
RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in


Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 02 నవంబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:129



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సుదర్శన్ రెడ్డి

ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు.



# జూబ్లీహిల్స్ ప్రచారంలో పొంగులేటి,కోరం, తో పాటు పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 01 (ప్రజాబలం)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రచారానికి కేవలం 9 రోజులు మాత్రమే ఉన్నందున అధికార ప్రతిపక్ష పార్టీల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం జిల్లా నుండి అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ రేహమత్ నగర్, ఇందిరానగర్ కృష్ణానగర్ యూసఫ్ గూడ ప్రాంతాలలో, శనివారం నాడు ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు





ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జెడ్పిటిసి అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, యాదవ సంఘంనాయకులు పాల్గొన్నారు. నవీన్ యాదవ్ గెలుపు నామినేషన్ వేసిన రోజే ఖాయమైందని అత్యధిక మెజారిటీ లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మోసాలతో అవినీతికి పాల్పడిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ను ఏటీఎంగా వాడుకుందని, తెలంగాణ సెంటిమెంటును అడ్డుపెట్టుకొని అధికారంలో కి వచ్చి ప్రజలను నిలువు దోపిడీ చేసి, మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఇచ్చిన మాటకు కట్టుబడి 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, సానుభూతితో ఓట్లు వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని స్థానికతకు అభివృద్ధికి ఓటు వేయాలని పొంగులేటి, కోరం ఓటర్లను అభ్యర్థించారు. రాజకీయాలు పార్టీలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె గౌస్, జానీ బాయ్,బడే సాబ్ బార్ల బాబురావు కొప్పుల శ్రీనివాసరావు పుట్టా ఉపేందర్,చిన్న వెంకటరమణ పల్లెబోయిన శ్రీనివాస్ శేఖర్ వరదబోయిన నరసింహారావు ప్రతాప్ సాయి యాదవ్, చిలకల రామకృష్ణ దేగల రాజు చిలకల వెంకటేశ్వర్లు పద్మా యాదవ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# "క్రియేటివిటీ హబ్"గా హైదరాబాద్

## వీఎఫ్ఎక్స్, గేమింగ్ అభివృద్ధికి 'కో క్రియేటర్'గా ప్రభుత్వం

## రండి... ఫ్యూచర్స్ ఫండ్, ఈస్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేద్దాం

## "ఇండియాజాయ్ 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



వార్తా 8 లో





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాకుళం కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఘటనలో భక్తులు మృతిచెందడం అత్యంత విషాదకరం మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఏకాదశి పండుగ సందర్భంగాతెలంగాణలోని అన్ని టెంపుల్స్ లో క్యూ లైన్ లో ఏర్పాట్లు, కనీస వసతుల కల్పనపై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలని రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ హరీష్ ను ఆదేశించడం జరిగింది.


# అహనా పెళ్ళంట మాట బిఆర్ ఎస్ కి సరిగ్గా సరిపోతుంది కేటీఆర్!

**కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపారు**

**టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్ నవంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి**అహనా పెళ్ళంట మాట బిఆర్ ఎస్ కి సరిగ్గా సరిపోతుంది కేటీఆర్ అని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.శనివారం మీడియా సమావేశం సినిమాలో మాట్లాడుతూ కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపారు కేబినెట్ లో ఐదేళ్లు మహిళ మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని విమర్శించారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే బిఆర్ఎస్ తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీ హిల్స్ లో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందన్నారు. బీజేపీ బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బిఆర్ ఎస్ సహకరించింది బిఆర్ఎస్ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టింది ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో కేసిఆర్ పాత్ర ఉంది రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు కేసీఆర్ బీజేపీకి మద్దతు ఇచ్చారు డబ్బుతో ఓట్లను కొలవడమన్నది అనైతిక చర్య ఐదు వేలు తీసుకోండి బిఆర్ఎస్ కి ఓటేయండి? కేటీఆర్ మాట ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్య అని ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశాం హామీలను అమలు చేసి ఓట్లు అడుగుతున్నాం రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీది పదేళ్ల పాలనలో కేసిఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయన్నారు.




దశదిన కర్మ

కీ॥శే॥ శ్రీ మతి జవాది చంద్రమణి గారు
తేది : 25-10-2025 శనివారం రోజున
శివైక్యం చెందారు
తేది : 02-11-2025 ఆదివారం
రోజున వారి పెద్దకర్మ జరుపుటకు పెద్దలు
నిర్ణయించినారు. కావున తామెల్లరూ
విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి
చేకూర్చగలరని మా యొక్క మనవి.

కార్యస్థలం :
మా స్వగృహం, లింగోజిగూడ, సరూర్ నగర్,
సమయం : సాయంత్రం 05.30 ని॥లకు

ఇట్లు
జవాది కుటుంబ సభ్యులు

ప్రజాబలం

02 నవంబర్ 2025 ఆదివారం

# వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు



హైదరాబాద్ నవంబర్ 1 : ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్ కు ప్రభావితమయ్యాయని తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టం తో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు.

అదేవిధంగా ఇటీవల కాలంలో ఏవిధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీమీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సి.ఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఆయా జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాల్సిందిగా కోరారు. ఎలాంటి అలసత్వం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా మంచి ప్రోటీన్ అందించేవి చేపలు

### మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్.




**హైదరాబాద్ నవంబర్ 1ప్రజాబలం ప్రతినిధి**ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా మంచి ప్రోటీన్ అందించేవి చేపలు అని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం శామీర్ పేట చెరువులో చేపపిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు.- బెంగాల్లో చేపలను జలపుష్పాలు అంటూ వెజిటేరియన్లు కూడా తింటారు.- కోట్ల మంది దీనిమీద ఆధారపడి జీవిస్తున్నారు. - గతంలో చెరువుల మీద కాంట్రాక్టర్లు పెత్తనం ఉండేది. మత్స్యకారులకు చెరువుల మీద అధికారం లేకుండా చేశారు. మత్స్యకారులు కాంట్రాక్టర్ కి బ్రోకర్ కి చేపలు పట్టించే కూలీలుగా మాత్రమే పని చేసేవారు. - తెలంగాణ వచ్చిన తర్వాత వీటికి స్వస్తి పలికి సొంత సొసైటీ మెంబర్లు మాత్రమే చేపలు పట్టుకుని అమ్మాలి అని నిబంధన తీసుకొచ్చామన్నారు. - అనేక మీటింగులు పెట్టిన తర్వాత చేప పిల్లలు కూడా ఉచితంగా ఇచ్చే ఏర్పాట్లు చేశాము.- చేపపిల్లలు, ఫీడ్, మేనేజ్మెంట్, చేపలు పట్టడం, ఐస్ ఫ్యాక్టరీలు పెట్టడం, ట్రాన్స్పోర్ట్ వాహనాలు అందించడం ఇలా సమగ్ర ప్రణాళిక రూపొందించాము. కానీ ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు.- నేను దీంట్లో రీసెర్చ్ స్కాలర్ ను.. అనేక రాష్ట్రాలు తిరిగివచ్చాను.- ఆ స్టడీ ఫలితము కేజ్ కల్చర్, ఫిషరీస్ ఇండస్ట్రీస్, వాటర్ స్ప్రెడ్ ఏరియాల మీద అవుట్డేటెడ్ పద్ధతులు. - గొర్ల కాపర్లు, మత్స్యకారులుఇంకా గ్రామాలను పట్టుకుని ఉంటున్నారు ఊరు మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వలసలు లేకుండా ఉన్న ఊరు మీదనే ఆధారపడి బ్రతికేవారు కాబట్టి వీరికి వృత్తిపరంగా అన్ని రకాల మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉంది. - శ్రీహరి మత్స్యశాఖ మంత్రి అయ్యారు వీరికి ఏదో చేయాలని తపన ఉన్న వ్యక్తి. ఇది చిన్న శాఖ కాదు కోట్ల మంది దీనిమీద బ్రతుకుతున్నారు. పాలు పెరుగు చేపలు గుడ్లు ఇలా మనిషికి కావలసిన సగం అందించేది అనిమల్ హస్బెండరీ డిపార్ట్మెంట్. - హైదరాబాదులో చెరువులు మురికి కూపాలుగా తయారయ్యాయి రసాయన విషపూరిత జలాలు కలిసి చేపలన్ని చచ్చిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. - చర్లలోకి వచ్చే డ్రైనేజీని డైరెక్ట్ గా కాకుండా ప్యూరిఫై చేసి పంపించాలి లేదా డైవర్ట్ చేయాలని కోరాను దానికోసం నేను పూర్తిస్థాయిలో పనిచేస్తాను. - చెరువులు మనకు వరం లాంటివి.- నేను అనిమల్ హస్బెండరీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ లో కూడా మెంబర్ను.- కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారాలు అందిస్తామన్నారు.- మత్స్యకారుల సంక్షేమం కోసం 25 ఏళ్లుగా పనిచేస్తున్న.. రాబోయే కాలంలో కూడా ఏ సమస్య ఉన్న అందుబాటులో ఉంటాను. - మూసి ప్రక్షాళన విషయంలో.. చెరువులు పొల్యూట్ కాకుండా ఉండే విధంగా ప్రయత్నం చేద్దామన్నారు.- మత్స్య సహకార సంఘాలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసుకుందాం.- మత్స్యకారులకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది నరేంద్ర మోడీ గుజరాత్లో ఎవరు ప్రభుత్వంలో ఉండాలి అనేది మత్స్యకారులే నిర్ణయిస్తారు. 13 మంది దాకా ఎమ్మెల్యేలు ఉంటారు. - ప్రభుత్వ భూములు ఇవ్వండి మత్స్యకారుల సొసైటీలకు బిల్డింగ్ కట్టించే బాధ్యత నాది. - ప్రభుత్వం వేరు ప్రజలు వేరు కాదు.. ప్రజలే ప్రభుత్వం ప్రభుత్వమే ప్రజలు అని అన్నారు.

# కంటోన్మెంట్‌లో అభివృద్ధి చూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్‌తలసాని శ్రీనివాస్ యాదవ్

### రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శలు

### హైదరాబాద్‌కు రెండేళ్లలో ఏం చేశారో చెప్పాలని డిమాండ్




**సనత్‌నగర్ ప్రజాబలం ప్రతినిధి:**మాజీ మంత్రి, సనత్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సంచలన సవాల్ విసిరారు.

శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోనే హైదరాబాద్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా, హైదరాబాద్‌కు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

"జూబ్లీహిల్స్‌లో ఓటమి భయం పట్టుకోవడం వల్లే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు" అని తలసాని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే రేషన్ కార్డులు, బియ్యం ఆగిపోతాయంటూ ఆ పార్టీ నేతలు ప్రజలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలతో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేయించాలో బీఆర్ఎస్‌కు బాగా తెలుసని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ ఎన్నికల్లో జూబ్లీహిల్స్‌లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే అని తలసాని ధీమా వ్యక్తం చేశారు. అత్యంత భారీ

# ఎంపీ వద్దిరాజు శనివారం యూసఫ్ గూడ బస్తీలో ప్రచారం



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో విద్యుత్, తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదని, ఇప్పుడు మాత్రం కోతలు తప్పడం లేదని పలువురు వాపోయారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం యూసఫ్ గూడ బస్తీలోని పలు అపార్టుమెంట్లు సందర్శించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు గృహిణులు,వాచ్ మెన్లతో ఎంపీ రవిచంద్ర ఇష్టాగోష్టిగా మాట్లాడినప్పుడు కేసీఆర్ పాలనయే బాగుండేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాణ్యమైన విద్యుత్ ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా జరిగేదని,నల్లాల ద్వారా ప్రతి రోజు తాగునీరు సమృద్ధిగా వచ్చేదని,ఇప్పటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని వివరించారు.ఇందుకు ఎంపీ రవిచంద్ర స్పందిస్తూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేవారని,3,000 మంది పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పించడం జరిగిందని పేర్కొన్నారు.గోపీనాథ్ అకాల మృతి వల్ల ఈ ఎన్నిక వచ్చిందని,ఆయన సతీమణి సునీత పోటీలో ఉన్నారని, బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి విజయం చేకూర్చాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరగా,అంతా సానుకూలంగా స్పందించారు.

# టాలీవుడ్ లో రివ్యూ మాఫియా

కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి.. కొన్ని నెలల పాటు కష్టపడిన సినిమాకు.. ఎవరో ఎక్కడో కూర్చొని.. దానికి నెగటివ్ లేబుల్ అంటించేసి.. ఇంటర్నెట్, వెబ్ సైట్లు, సోషల్ మీడియా ద్వారా స్ప్రెడ్ చేసి.. సినిమాని కిల్ చేస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయ్. కే-ర్యాంప్ మూవీ ప్రొడ్యూసర్ రాజేశ్ దండా.. తన కే-ర్యాంప్ మూవీపై.. ఓ వర్గం ఫేక్ ప్రచారం చేస్తోందని.. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వెబ్‌సైట్‌ని ఉద్దేశించి.. స్టేజీ మీదే ఆగ్రహంతో ఊగిపోయారు. సినిమాని తొక్కాలని చూస్తున్నారని.. ఇలాంటోళ్లని నడిరోడ్డు మీద ఉరి తీయాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మిత్రమండలి మూవీ నిర్మాత బన్నీవాసు. ఇటీవలే.. మిత్రమండలి మూవీ ఈవెంట్‌లో నిర్మాత బన్నీ వాసు చేసిన కామెంట్స్ కూడా వైరల్ అయ్యాయి. తనని తొక్కాలని చూస్తున్నారని.. వాళ్లెవరూ తన వెంట్రుక కూడా పీకలేరని వార్నింగ్ ఇచ్చారు. ఒక సినిమాని తొక్కేస్తే.. ఇంకో సినిమా ఆడుతుందనే భ్రమలు పనికిరావన్నారు. నాగవంశీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా రివ్యూలపై రియాక్ట్. ఆ మధ్య ప్రొడ్యూసర్ నాగవంశీ కూడా ఈ వెబ్ సైట్లు, సోషల్ మీడియా రివ్యూలపై రియాక్ట్ అయ్యారు. ఈ రివ్యూలే.. సినిమా సక్సెస్, ఫెయిల్యూర్‌ని డిసైడ్ చేస్తున్నాయన్నారు. చివరికి.. బుక్ మై షో యాప్‌లో లైకులకు కూడా డబ్బులిస్తున్నామన్నారు. యూట్యూబ్‌లో ట్రైలర్లకు వ్యూస్ పెంచుతున్నామన్నారు. కొందరు రివ్యూయర్లని ఉద్దేశిస్తూ.. తన సినిమాకు ప్రమోషన్ చేయొద్దని, రివ్యూలు రాయొద్దని కోరారు. అప్పట్లో.. నాగవంశీ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయ్. సినిమాకు పాజిటివ్ రివ్యూ చెప్పేందుకు డబ్బులు డిమాండ్. ఈ మధ్యకాలంలోనే.. ఓ యూట్యూబ్ రివ్యూయర్.. తమ సినిమాకు పాజిటివ్ రివ్యూ చెప్పేందుకు డబ్బులు డిమాండ్ చేశాడని.. వర్జిన్ బాయ్స్ మూవీ ప్రొడ్యూసర్ రాజా దారపునేని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రేక్షకులు ఇలాంటి రివ్యూలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అప్పట్లో.. ఈ వ్యవహారం కూడా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇలా.. ఈ ఏడాదిలో.. ఈ రివ్యూల టాపిక్.. ఫిల్మ్ ఇండస్ట్రీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా.. చిన్న సినిమాలు, కాస్త ఎక్కువ బడ్జెట్‌తో తీసిన సినిమాల విషయంలోనే ఇలా జరుగుతోంది. సినిమా రిలీజైన మొదటి రోజే వచ్చే రివ్యూలు, సోషల్ మీడియా, యూట్యూబర్లు, వెబ్ సైట్ రివ్యూలు.. ఆడియెన్స్‌ని బాగా ప్రభావితం చేస్తున్నాయనే ఆందోళన నిర్మాతలు వ్యక్తం చేస్తున్నారు. మంచి రివ్యూలు వస్తే.. మౌత్ టాక్ త్వరగా వ్యాపించి.. సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో.. నెగటివ్ రివ్యూలు వస్తే.. దాని ఎఫెక్ట్ భారీగా ఉంటుందని నిర్మాతలు చెబుతున్నారు. అది.. కలెక్షన్లను భారీగా దెబ్బతీసి, సినిమా ఫ్లాప్ అయి.. తామెంతో నష్టపోతున్నామని చెబుతున్నారు నిర్మాతలు. దీనిని అదునుగా చేసుకొని.. ఇండస్ట్రీలోనే కొందరు తమ సినిమాలను తొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని.. చిన్న నిర్మాతలు బహిరంగంగానే వేదికలపై తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. దాంతో.. ఈ వ్యవహారం ఇప్పుడు టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా మారిపోయింది. ముఖ్యంగా కొన్ని వెబ్‌సైట్‌లు, యూట్యూబ్ ఛానెళ్లు.. సినిమాకు అనుకూలమైన రేటింగ్, రివ్యూ ఇచ్చేందుకు.. నిర్మాతల దగ్గర డబ్బులు డిమాండ్ చేస్తున్నారని.. బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. డిమాండ్ చేసినంత ఇవ్వకపోతే.. కావాలనే నెగటివ్ రివ్యూలు ఇస్తున్నారని తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. ఇంకొందరు రివ్యూయర్లు.. సినిమా చూడకుండానే, పబ్లిసిటీ కోసం అతి చేసి.. తప్పుడు సమాచారం, అనవసరమైన విమర్శలతో రివ్యూలు ఇస్తున్నారని.. ఇది ఫిల్మ్ ఇండస్ట్రీకి ఎంతో నష్టం కలిగిస్తోందని.. నిర్మాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వెబ్ సైట్లు.. కేవలం చిన్న సినిమాలపైనే దృష్టి పెట్టి, పెద్ద సినిమాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని.. దీని వల్ల తమకెంతో అన్యాయం జరుగుతోందని వాపోతున్నారు. డబ్బు కోసం పాజిటివ్ రివ్యూలు ఇచ్చేందుకు, ఇవ్వకపోతే.. నెగటివ్ రివ్యూలతో సినిమా వసూళ్లను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారిని.. రివ్యూ మాఫియాగా చెబుతున్నారు. బెదిరించి.. తమను బ్లాక్‌మెయిల్ చేసిన వారిపై కొందరు నిర్మాతలు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఏదేమైనా.. కొత్తగా రిలీజయ్యే సినిమా చూడాలా? వద్దా? అనే ఊగిసలాడే ఓ వర్గం ప్రేక్షకులపై మాత్రం.. ఈ రివ్యూల ఇంపాక్ట్ గట్టిగానే ఉందనేది మాత్రం వాస్తవం. అందువల్లే.. తాము నష్టపోతున్నామని చిన్న నిర్మాతలు ఇంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది.ఓ సినిమా హిట్ అవ్వాలన్నా.. ఫట్ అవ్వాలన్నా.. దానిని డిసైడ్ చేసేది.. పబ్లిక్ టాకే. అయితే.. ఇప్పుడు రివ్యూలు కూడా సినిమా ఫ్యూచర్‌ని డిసైడ్ చేస్తుండటమే ఇండస్ట్రీపై ఎఫెక్ట్ పడుతుందోనే చర్చ జరుగుతోంది. వెబ్‌సైట్స్, మీమ్స్, ట్రోల్స్, హ్యాష్ ట్యాగ్స్.. ఇలా ప్రతీది.. సినిమా రిజల్ట్‌పై ఎంతో కొంత ఇంపాక్ట్ చూపుతున్నాయ్. వాస్తవానికి.. ఒకప్పటితో పోలిస్తే.. ఆరేడు ఏళ్ల నుంచే.. ఈ రివ్యూ ట్రెండ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో.. సినిమా రివ్యూలు అంటే.. జస్ట్ ఓవర్సీస్ మార్కెట్ వరకే పరిమితమయ్యేవి. కానీ.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో.. మూవీ రివ్యూలు, వెబ్‌సైట్లు, ట్రోలింగ్స్, మీమ్స్.. ఇలా అన్నీ ఓ మాఫియాలా క్రియేట్ చేయబడ్డాయి. కొత్తగా వచ్చిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబ్ రివ్యూయర్లు, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్, మీమ్ పేజీలు.. ఇలా అంతా బ్లాక్ మెయిల్ చేసేదాకా వచ్చాయ్ పరిస్థితులు. వీళ్లలో.. కొందరిపై.. ఒకరిద్దరు నిర్మాతలు పోలీసు కేసులు కూడా పెట్టారు. అయోమయానికి గురిచేస్తున్న పీఆర్ టీమ్‌లు. నిజం చెప్పాలంటే.. ఇండస్ట్రీలో పక్క సినిమాలను తొక్కేసేందుకు ప్రయత్నిస్తున్నారనే అపవాదు ఎప్పటి నుంచో వినిపిస్తోంది. ప్రతివారం 4 నుంచి 6 సినిమాలు రిలీజవుతుంటాయ్. కొందరు ప్రొడ్యూసర్లు, హీరోలు.. తమ సొంత డిజిటల్ పీఆర్ సిస్టమ్‌తో.. ట్రైలర్లకు నెగటివ్ కామెంట్లు, డిస్ లైక్స్ లో రేటింగ్స్, బుక్ మై షో యాప్‌లో లైక్స్, రేటింగ్స్, ట్విట్టర్ హ్యాండిల్స్ ద్వారా నెగటివ్ క్యాంపెయిన్, పెయిడ్ హ్యాష్ ట్యాగ్స్ ట్రెండింగ్ లాంటివాటన్నింటికి.. డబ్బులిచ్చి మరీ పక్క సినిమాని తొక్కడం.. ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీలో కామన్ అయిపోయిందనే చర్చ జరుగుతోంది. ఇంతేకాదు.. కొందరైతే ఫేక్ కలెక్షన్ పోస్టర్లు కూడా వేసి.. హీరో ఫ్యాన్స్‌ని, ప్రొడ్యూసర్లని, మూవీ టీమ్‌ని.. అయోమయానికి గురిచేస్తున్నారు. ఇదంతా.. కొన్ని పీఆర్ టీమ్‌లు ఆడుతున్న గేమే ఇదంతా అనే టాక్ వినిపిస్తోంది. కావాలనే.. ఇదంతా చేయిస్తున్నారని ప్రొడ్యూసర్లు అంటున్నారు. తమ సినిమాతో పాటు ఒకేవారం రిలీజయ్యే సినిమాని.. రేసులో లేకుండా చేసేందుకు.. అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. ఓ వెబ్‌సైట్‌లో.. సినిమా యాడ్ డిస్ ప్లే కావాలంటే.. 60 వేలు అని, సినిమా ప్రమోషన్ ఆర్టికల్ రాస్తే 20 వేలు అని, ప్రీమియర్ షోలకు వెళ్లి.. స్పెషల్ రివ్యూ రాస్తే.. లక్ష దాకా సమర్పించుకోవాలని చెబుతున్నారు నిర్మాతలు. సోషల్ మీడియాలో సినిమా రివ్యూ పోస్ట్ చేసేందుకు కూడా 25 వేలు తీసుకుంటున్నారట. ఫస్ట్ హాఫ్ రివ్యూకు 20 వేలు, సెకండాఫ్ రివ్యూ కాస్త ఆలస్యంగా ఇచ్చేందుకు 30 వేలు ఇస్తున్నారట. ఇవన్నీ కాకుండా.. ఆ వెబ్‌సైట్ యాజమాన్యానికి.. సినిమా నిర్మాత లక్ష రూపాయల కవర్ పంపించాల్సిన పరిస్థితి ఉందంటున్నారు. అయితే.. ప్రొడ్యూసర్లు కూడా ఈ ట్రెండ్‌ని ఎంకరేజ్ చేస్తున్నారు. రివ్యూలు చెప్పేవాళ్లు, రాసేవాళ్లు డిమాండ్ చేసినంత డబ్బులు ఇస్తున్నారు. మూడు రోజుల వరకు రివ్యూలు రాకుండా చూడాలనే ఆలోచన. ప్రతి ప్రొడ్యూసర్ తన సినిమా జనాల్లోకి వెళ్లాలనే ఉద్దేశంతో.. సొంతంగా ఎంతైనా ఖర్చు పెట్టేందుకు వెనుకాడటం లేదు. దీనిని అదునుగా చేసుకొని.. ప్రమోషన్ల పేరిట.. పీఆర్ టీమ్‌లు కూడా విచ్చలవిడిగా ఖర్చు పెట్టిస్తున్నాయనే చర్చ ఉంది. నిర్మాతలు కూడా ఈ విషయంలో ఏమీ ఆలోచించడం లేదు. సొంతంగా నిర్ణయం తీసుకొని.. లక్షలు ఖర్చు పెడుతున్నారు. కానీ.. రిజల్ట్ చూశాక దెబ్బ గట్టిగా పడుతోంది. దాంతో.. ఇబ్బందులు పడుతున్నారు. అయితే.. ఇండస్ట్రీలోని నిర్మాతలంతా.. ఒకే తాటి మీదకు వచ్చి.. ఓ నిర్ణయం తీసుకుంటే.. రివ్యూయర్లను కట్టడి చేయొచ్చంటున్నారు. గతంలో.. 3 రోజుల వరకు రివ్యూలు రాకుండా చూడాలని.. ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయించినప్పటికీ.. అది ఇప్పటికీ అమల్లోకి రాలేదు. దాంతో.. కోట్లు ఖర్చు పెట్టి.. ఏళ్లు కష్టపడి ఓ సినిమా తీస్తే.. 3 గంటల సినిమా చూసి.. 3 నిమిషాల్లో రివ్యూ రాసేసి.. సినిమాను చంపేస్తున్నారనే వాదన వినిపిస్తోంది.

# ఇంచార్జీల కోసం కసరత్తు

విజయవాడ, నవంబర్ 1,వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఇక నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులను నియమిస్తారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులున్నారు. అయితే గత ఎన్నికల్లో నాడు మంత్రులుగా ఉన్న వారిని ఎమ్మెల్యేలను నియోజకవర్గాలను మార్చి కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. అయితే అలాంటి నియోజకవర్గాలకు వెళ్లి 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన నేతలు తమకు ఎన్నికల సమయంలో కేటాయించిన కొత్త నియోజకవర్గాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. జగన్ మాట కాదనకుండా కొందరు వెళుతున్నా మనస్ఫూర్తిగా అక్కడ క్యాడర్ తో మమేకం కావడం లేదు. ఈ విషయాలన్నీ వైసీపీ అధినేత దృష్టికి వచ్చినట్లు తెలిసింది. చాలా నియోజకవర్గాల్లో క్యాడర్ కు అందుబాటులో లేకపోవడం, కేవలం తనతో జరిగే సమావేశాలకు మాత్రమే హాజరవుతున్నారని గుర్తించారు. దీంతో క్యాడర్ కూడా అయోమయంలో పడింది. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది ఆరంభంలోనే జరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ కూడా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమయింది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులు యాక్టివ్ గా లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో సరైనోళ్లకు టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉండదు. ఎవరో ఒకరికి సీట్లు కేటాయిస్తే పార్టీ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. . క్యాడర్ కూడా తమకు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కుతుందని భావిస్తేనే యాక్టివ్ గా ఉంటారు. కానీ వారికి ఏ రకమైన హామీ ఇచ్చే నేత చాలా నియోజకవర్గాల్లో లేరు. అందుకే క్యాడర్ కూడా కొంత అయోమయంలో ఉంది. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ నవంబరు నెల తొలి వారంలో పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించారని తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జులను తిరిగి నియమించే ప్రక్రియను ప్రారంభించనున్నారని చెబుతున్నారు. అప్పుడే క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని ఆయనకు నివేదికలు అందడంతో నేతలు ఇష్టాయిష్టాలను కనుక్కున్న తర్వాత మాత్రమే వారిని ఇన్ ఛార్జులుగా నియమించాలా? వద్దా? అన్నది నిర్ణయిస్తారన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# మహిళా సంఘాలకు సాధికారత దిశగా అడుగులు

విజయవాడ, నవంబర్ 1, దేశంలోనే అత్యధిక మహిళా పొదుపు సంఘాలు ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కీలక నిర్ణయాలు తీసుకునేలా చర్యలు తీసుకుంటోంది. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన అడుగు వేస్తోంది. పొదుపు సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెప్మా ద్వాక్రా సభ్యుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. మహిళా సంఘాలకు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా అత్యాధునిక డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. వారికి సులభతరమైన రుణాల మంజూరు చేయనున్నారు. మార్కెటింగ్ కోసం బ్రాండింగ్ రూపొందిస్తారు. సంపూర్ణ పారదర్శకతను అందించే వాట్సప్ సేవలతో ఒక సమగ్ర ప్యాకేజీ సిద్ధం చేశారు. మహిళల వ్యాపారాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా, వారి ఉత్పత్తులు ఈ-కామర్స్ వేదికలపై అమ్ముడుపోయేలా పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. సాధారణంగా స్వయం సహాయక బృందాలు కేవలం పొదుపు, పరస్పర రుణాలు తీసుకోవడంపై దృష్టి పెడతాయి. కొత్త ప్లాన్ ప్రకారం ప్రతి సంఘ సభ్యురాలు తమ వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి వీలుగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే 8 రకాల సేవల్ని మెప్మా అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. అందులో అత్యంత ప్రత్యేకమైనది 'ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ'. ఈ అకాడమీ ద్వారా మహిళా సభ్యులకు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అత్యంత కీలకమైన అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మొత్తం 12 రకాల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల రూపంలో అందుబాటులో ఉంది. 21వ శతాబ్దంలో వ్యాపారం చేయాలంటే డిజిటల్ నైపుణ్యాలు చాలా అవసరం. డబ్బును నిర్వహించడం, ఆన్‌లైన్‌లో మార్కెట్ చేయడం, నగదు లావాదేవీల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన ఉండాలి. వారు కేవలం చిన్న యూనిట్‌లను నడపడమే కాక, ఆధునిక వ్యాపార ప్రపంచానికి సరితూగేలా తీర్చిదిద్దడం ఈ 'ప్రజ్ఞ' లక్ష్యం. ఈ ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేయడం ద్వారా, సంఘ సభ్యులు స్వయం ఉపాధికి సంబంధించిన 12 రకాల అవకాశాలను అందిపుచ్చుకునే వీలుకలుగుతుంది. శిక్షణతోనే ఈ పథకం ఆగడం లేదు. శిక్షణ పూర్తయిన వెంటనే, మహిళా పారిశ్రామికవేత్తలకు తమ వ్యాపారాలను స్థాపించడానికి వీలుగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారు. ఈ రుణాలను ఉపయోగించి యూనిట్లు స్థాపించిన మహిళ, కనీసం పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడేలా కార్యక్రమాన్ని రూపొందించారు. అంటే, లక్ష మంది పారిశ్రామికవేత్తలు తయారైతే, వారు ప్రత్యక్షంగా పది లక్షల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుంది.

మహిళా సంఘాల సభ్యులు తయారు చేసే ఉత్పత్తులకు తరచుగా ఎదురయ్యే అతిపెద్ద సమస్య మార్కెటింగ్. నాణ్యమైన బ్రాండింగ్ లేకపోవడం కూడా ఇబ్బందిగా ఉంటోంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం 'అవని బ్రాండింగ్ మాన్యువల్' అనే ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. 'అవని' ద్వారా మెప్మా సభ్యుల ఉత్పత్తులన్నింటికీ ఈ-కామర్స్ వేదికలపై ఒకే రకమైన బ్రాండింగ్, ప్యాకింగ్ విధివిధానాలు రూపొందించారు.

ఈ కొత్త విధానం ద్వారా మహిళల ఉత్పత్తులు ఒక ప్రొఫెషనల్ లుక్‌ను సంతరించుకోనున్నాయి. ఇలా చేయడం వల్ల ఆ ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు వస్తుంది. ఒకే రకమైన బ్రాండ్‌తో మార్కెట్‌లోకి వెళ్లడం వల్ల, వినియోగదారుల్లో కూడా ఆ ఉత్పత్తులపై విశ్వాసం పెరుగుతుంది. ఫలితంగా మంచి గుర్తింపు లభిస్తుంది. వ్యాపార ఆలోచనలను పెంపొందించేందుకు 'లైవ్‌లీహుడ్ ప్రమోషన్స్' పేరుతో ఒక ప్రచార పుస్తకాన్ని సైతం ప్రచురించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులు సులభంగా ప్రారంభించదగిన వివిధ వ్యాపార ఆలోచనలు ఇందులో ఉంటాయి. ఇప్పటి వరకు ప్రజలకు 'మన మిత్ర వాట్సప్ సేవలను' అందుబాటులో ఉన్నాయి. ఇందులో మహిళా సంఘాలకు కావాల్సిన వివరాలను పొందుపరుస్తున్నారు. ఇదో కీలకమైన మైలురాయిగా మారనుంది. ఈ వాట్సప్ సేవ ద్వారా, సంఘ సభ్యులు తమ వివరాలను ఎప్పుడైనా, ఎక్కడైనా తెలుసుకోవచ్చు. వారి పొదుపు, అప్పు, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ వివరాలు, సంఘాల ఆడిట్ నివేదిక వివరాలు కూడా ఈ 'మన మిత్ర' వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. సభ్యుల్లో విశ్వాసం పెరుగుతుంది. తమ ఆర్థిక స్థితిపై పూర్తి అవగాహన ఉండటం వల్ల, మహిళలు తమ వ్యాపార నిర్ణయాలను మరింత పకడ్బందీగా తీసుకోగలరు. ప్రేరణా సఖి, లీప్ పుస్తకంఒక పథకం విజయం సాధించాలంటే, మార్గదర్శకత్వం, స్ఫూర్తి తప్పనిసరి. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండు ప్రత్యేక డాక్యుమెంటేషన్ ప్రక్రియలను చేపట్టింది. ఇందులో విజయం సాధించిన వారి వివరాలు, వారి కేస్ స్టడీని చెప్పనున్నారు. ప్రేరణ సఖి వీటి ద్వారా సంఘాల సభ్యుల్లో అత్యున్నత వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళల విజయగాథలను ప్రచురిస్తారు. ఈ విజయగాథలనుమిగతా సభ్యులకు చెప్పడం ద్వారా స్ఫూర్తి పొంది, తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోగలరు. లీప్ బుక్ ఈ పుస్తకం ద్వారా జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకున్న మహిళల వివరాలు అందజేస్తారు. ఆడిట్ నివేదికలను ఇందులో నమోదు చేస్తారు. ప్రభుత్వం పథకం అమలు తీరును నిరంతరం పర్యవేక్షించడానికి వీలుంటుంది. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, డిజిటల్ శిక్షణ, సాంకేతిక పారదర్శకత, ఈ-కామర్స్‌కు అనుగుణంగా బ్రాండింగ్ , సంస్థాగత శిక్షణ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా, ప్రభుత్వం మహిళా సాధికారతకు కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది.

దీంతో రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చిత్రాన్ని మార్చగలదని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

# జేసీకి చెక్ దిశగా పావులు

అనంతపురం, నవంబర్ 1, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పార్టీకి ఇబ్బందిగా మారారు. ఆయనపై అనంతపురం జిల్లా నేతలు కూడా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. జేసీ ప్రభాకర్ రెడ్డి తీరు వల్ల జిల్లాలో పార్టీకి రాజకీయంగా ఇబ్బందిగా మారుతుందని చెప్పినట్లు సమాచారం. ఆయన తాడిపత్రి నియోజకవర్గంలోనే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ ఆ ప్రభావం జిల్లా పార్టీపై కూడా పడే అవకాశముందని చంద్రబాబు దృష్టికి కొందరు నేతలు తీసుకు వచ్చారు. ఆయనను కట్టడి చేయకుంటే... నోటికి తాళం వేయకుంటే పార్టీ జిల్లాల్లో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇతర నియోజకవర్గాల్లోనూ తలదూరుస్తున్నారని, ఒంగోలు కు వెళ్లి అక్కడ కూడా వివాదానికి కారణమయ్యారని చంద్రబాబు దృష్టికి కొందరు నేతలు తీసుకెళ్లినట్లు తెలిసింది. దీంతో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని పిలిచి త్వరలోనే ఆయనకు తగిన సూచనలు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి చేస్తున్న విషయాన్ని జిల్లా నేతలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. తాడిపత్రి నియోజకవర్గంలోకి ఆయనను అడ్డుకోవడంతో పాటు పలు మార్లు ఆయనపై విమర్శలు చేసినా అది రెండు కుటుంబాల మధ్య జరుగుతున్న వైరంగానే భావించారు. కానీ ఆయన ఇటీవల ఐపీఎస్ అధికారి, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై చేసిన వ్యాఖ్యలు పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. దీనివల్ల టీడీపీ పై సాధారణ ప్రజల్లో ఒకరకమైన వ్యతిరకేత భావం ఏర్పడుతుందని చంద్రబాబు కు నేతలు చెప్పినట్లు తెలిసింది. . అయితే జేసీ ప్రభాకర్ రెడ్డిని కట్టడిని నేరుగా చేయాలంటే కష్టమేనని భావించిన చంద్రబాబు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డిని పిలిచి క్లాస్ పీకాలని భావిస్తున్నారు. బహుశ లండన్ పర్యటన నుంచి రాగానే అస్మిత్ రెడ్డిని తన వద్దకు పిలిపించుకుని మాట్లాడాలని చంద్రబాబు భావిస్తున్నారు. మరొకవైపు రోహిత్ కుమార్ చౌదరిని బదిలీ చేయాలని కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కానీ రోహిత్ చౌదరి పదవీకాలాన్ని మరో ఏడాది ప్రభుత్వం పొడిగించడం వెనక కూడా జేసీ నోటికి కళ్లెం వేయడానికేనని అంటున్నారు. మరో ఏడాదిపాటు తాడిపత్రి ఏఎస్పీగా కొనసాగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా ఎస్పీ కూడా జేసీ ప్రభాకర్ రెడ్డికి అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం వెనక ఆయనకు కూడా ప్రభుత్వ పెద్దల నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చినట్లేనన్నది తాడిపత్రిలో వినిపిస్తున్న టాక్.

## హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్ శేరిలింగంపల్లి, అమీన్ పూర్ బార్డర్ లోని ఓ అపార్ట్మెంట్ ను హైడ్రా సిబ్బంది కూల్చివేసారు. మియాపూర్ సర్వే నెంబర్ 100 ప్రభుత్వ భూమి అని స్థానికుల పిర్యాదు మేరకు కూల్చివేతలు చేపట్టారు. బిల్డర్ అమీన్ పూర్ సర్వే నెంబర్ లు వేసి నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు.

# 5,250 కోట్ల నష్టం
# 4,794 కిలోమీటర్ల మేరకు రోడ్లు
# 1.38 లక్షల హెక్టార్లలో పంటలకు నష్టం

విజయవాడ, నవంబర్ 1, మొంథా తుఫానుతో కలిగిన నష్టంపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి నివేదిక అందించింది. తుఫాను వలన కలిగిన నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించిన ఏపీ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. తుఫాను కారణంగా రూ.5,244 కోట్ల మేర నష్టం కలిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. 4,794 కిలోమీటర్ల మేరకు రోడ్లు దెబ్బతిన్నాయని.. . 1.38 లక్షల హెక్టార్లలో పంటలకు నష్టం జరిగిందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర బృందాలను రాష్ట్రానికి పంపించి.. ఏపీకి సాయం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొంథా తుఫాను వణికించింది. ప్రభుత్వం ముందస్తుగా చేపట్టిన చర్యలతో ప్రాణనష్టం లేకుండా బయటపడినప్పటికీ.. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. మొంథా తుఫాను నష్టంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక నివేదిక రూపొందించింది. ఈ ప్రాథమిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఏపీ ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొంథా తుఫాను బీభత్సంతో ఏపీలో రూ.5,244 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని 249 మండలాలపై తుఫాను ప్రభావం చూపించింది. 1434 గ్రామాలు, 48 పట్టణాలపై మొంథా తుఫాను ప్రభావం పడినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. మరోవైపు మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం బృందాలను పంపాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తక్షణ సాయం చేయాలని సీఎస్ ఈ నివేదికలో కోరారు. మరోవైపు మొంథా తుఫాను కారణంగా 17 శాఖల్లో రూ.5,244 కోట్లు నష్టం వచ్చిందని నివేదికలో పేర్కొన్నారు. తుఫాను కారణంగా161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని.. 4,794 కిలోమీటర్ల మేరకు రహదారులు దెబ్బతిన్నాయని కేంద్రానికి నివేదించారు. 1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని.. సుమారుగా రూ.829 కోట్ల నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఆక్వారంగంలో రూ.514 కోట్ల నష్టం జరిగినట్లు అంచనా వేశారు. నీటిపారుదలశాఖకు రూ.234 కోట్లు, ఉద్యానవన పంటలకు రూ.40 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. అలాగే కరెంట్ స్తంభాలు నేలకూలడం. విద్యుత్ వైర్లు తెగిపోవటం వంటి కారణాలతో విద్యుత్‌శాఖకు రూ.19 కోట్ల నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. అలాగే తుఫాను కారణంగా 23 జిల్లాల 3,045 ఇళ్లు ధ్వంసమయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.మొంథా తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా పంట పొలాలు.. ఎక్కడెక్కడ నీట మునిగాయో గుర్తించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో 24 గంటల్లోగా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారపంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలని.. అందుకు అనుగుణంగా తగిన విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మొంథా తుఫాన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికి వెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.అలాగే తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలని అధికారులకు నిర్దేశించారు. ఈ నేపథ్యంలోనే.. అధికారులు ప్రాథమిక నివేదిక రూపొందించి.. కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు.

# కిలోకు 25 రూపాయిల కమిషన్

తిరుమల, నవంబర్ 1, తిరుమల లడ్డూ వివాదం పెను ప్రకంపనలకు దారితీసింది. ఈ కేసుకు సంబంధించి విచారణ వేగవంతంగా సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో తిరుమల లడ్డు తయారీలో జంతు కొవ్వు వాడారని ఏపీ సీఎం చంద్రబాబు గత ఏడాది జూలైలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అది మొదలు రచ్చ రచ్చ జరిగింది. కోట్లాదిమంది శ్రీవారి భక్తులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపడుతున్నారు. గత కొద్దిరోజులుగా విచారణ కొనసాగుతోంది. అయితే ఇటీవల వైవి సుబ్బారెడ్డి సన్నిహితుడు, పీఏ గా భావిస్తున్న వెంకన్న అనే వ్యక్తి అరెస్టయ్యారు. ఆయన అరెస్టు సందర్భంగా ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం రిమాండ్ రిపోర్టులో సంచలన అంశాలను బయటపెట్టింది.వాస్తవానికి టీటీడీ అధ్యక్షుడిగా వైవి సుబ్బారెడ్డి ఉండేవారు. ఈయన జగన్మోహన్ రెడ్డికి స్వయానా బాబాయ్. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈయనను టీటీడీ అధ్యక్షుడిగా నియమించారు. నాలుగేళ్లపాటు ఇదే పదవిలో కొనసాగారు. వైసీపీ అధికారంలోకి వస్తే టీటీడీ అధ్యక్ష పదవి గురించే.. వై వి సుబ్బారెడ్డి కి ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వనట్లు ప్రచారం నడిచింది. అయితే ఏకధాటిగా నాలుగేళ్ల పాటు టీటీడీ అధ్యక్షుడిగా కొనసాగారు వైవి సుబ్బారెడ్డి. ఆ సమయంలో ఆయన పిఏగా అప్పన్న ఉండేవారట. అయితే లడ్డు వివాదం బయటకు వచ్చిన తర్వాత దీనిపై సిబిఐ విచారణ కోరుతూ ఇదే వైవి సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన పిటిషన్ తోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించింది సుప్రీంకోర్టు. ఇప్పుడు అదే దర్యాప్తు బృందం వై వి సుబ్బారెడ్డి ప్రధాన అనుచరుడు, పిఏను అరెస్టు చేయడం సంచలనంగా మారింది.రిమాండ్ రిపోర్ట్ లో సంచలన అంశాలు బయటకు వచ్చాయి. వై వి సుబ్బారెడ్డి హయాంలో టీటీడీని వెంకన్న ప్రభావితం చేశారన్నది ప్రధాన అభియోగం. బోలె బాబా సంస్థ టీటీడీకి నెయ్యి సరఫరా చేసేందుకు ముందుకు వచ్చింది. అయితే కిలో కు 25 రూపాయల వరకు కమిషన్ ను వెంకన్న డిమాండ్ చేసినట్లు రిమాండ్ రిపోర్ట్ లో పేర్కొన్నారు. అయితే బోలె బాబా సంస్థ ముందుకు రాకపోవడంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి వారికి అవకాశం లేకుండా చేశారట. ప్రీమియర్ ఫుడ్స్ అనే సంస్థకు కాంట్రాక్ట్ ఇప్పించారని.. కమిషన్ ఇచ్చేందుకు ముందుకు రావడంతోనే అలా చేశారని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది దర్యాప్తు బృందం. అయితే ఇలా వచ్చిన సొమ్మును వైవి సుబ్బారెడ్డి కి బదలాయించారని అనుమానం వ్యక్తం చేసింది. ఇప్పుడు ఈ కేసు సంచలనంగా మారింది. త్వరలో వైవి సుబ్బారెడ్డిని ప్రశ్నించే అవకాశం ఉంది

# బస్సు ప్రమాద బూడిదకు డిమాండ్

కర్నూలు, నవంబర్ 1,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేసముద్రం మండలం ఇంటి కన్నె వద్ద గోల్కొండ ఎక్స్ ప్రెస్ ప్రమాదవశాత్తు పట్టాలు తప్పింది. నాటి ఈ ప్రమాదంలో చాలామంది చనిపోయారు. దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో అత్యంత ఘోరమైన ప్రమాదంగా ఇది నిలిచిపోయింది. ప్రమాదం జరిగిన తర్వాత.. అక్కడ ఆ ప్రాంతం మొత్తం భీతావహంగా మారిపోయింది. ప్రమాదం జరిగిన తర్వాత కొంతమంది వ్యక్తులు అక్కడి మృతహేల మీద బంగారాన్ని తీసుకెళ్లారు. నగదును పట్టుకెళ్ళారు. వాస్తవానికి జరిగిన ప్రమాదంపై ఎంతో కొంత సానుభూతి చూపించాల్సిన చోట.. మనుషులుగా ప్రవర్తించాల్సిన చోట.. చుట్టుపక్కల వారు రాక్షసులుగా మారిపోయారు. అవకాశవాదులుగా రూపాంతరం చెంది.. సాటి మనుషులను చూడకుండా డబ్బు, బంగారం దోచుకున్నారు. అప్పట్లో ఈ సంఘటన సంచలనం సృష్టించింది.

ఇక ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా టేకురు ప్రాంతంలో వేమూరి ట్రావెల్స్ కు చెందిన ఓ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 20 మంది దాకా చనిపోయారు. చాలామంది గాయపడ్డారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు బస్సులో ప్రయాణిస్తున్న 20మంది సజీవ దహనమయ్యారు. ఈ ఘటన జరిగిన తర్వాత ఏపీ ప్రభుత్వం నియమించిన దర్యాప్తు బృందం ఈ కేసును విచారిస్తోంది. బస్సులో ఉన్న మాంసపు ముద్దలకు పోస్టుమార్టం నిర్వహించింది. డిఎన్ఏ పరీక్షల ఆధారంగా వారి వారి బంధువులకు వాటిని అప్పగించింది. ఈ ఘటన జరిగిన తర్వాత బస్సు ఉన్న ప్రాంతంలో కొంతమంది ఆటోలో వచ్చి వెళ్తున్నారు. రావడం మాత్రమే కాదు అక్కడ ఉన్న బూడిదను బస్తాలలో ఎత్తుకుపోతున్నారు. దీనికి ప్రధాన కారణం మృత దేహాలు కాలిపోయిన తర్వాత వారు ధరించిన బంగారం, ఇతర ఆభరణాలు అందులో ఉంటాయని వారు భావిస్తున్నారు. ఆ ఆశతోనే ఆ బూడిదలో వెతుకులాట ప్రారంభిస్తున్నారని తెలుస్తోంది. బూడిదను సంచుల్లో తీసుకెళ్లి సమీపంలో ఉన్న ఒక నీటి కుంట వద్ద కడుగుతున్నారు. అయితే ఇందులో కొంతమందికి బంగారం లభించినట్టు తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించిన ఫోటోలు.. వీడియోలు సోషల్ మీడియా ద్వారా ప్రముఖంగా ప్రసారం కావడంతో రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చనిపోయిన వ్యక్తుల మీద సానుభూతి కూడా చూపించకుండా.. బూడిదలో కూడా బంగారాన్ని సేకరించడం దారుణమని కొందరు పేర్కొంటుంటే.. ఇంకొందరేమో ఆ బూడిద ఎలాగైనా వృధాగా పోవాల్సిందే కదా అని వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ సంఘటన మనుషుల్లో ఉన్న స్వార్థాన్ని బయటపెడుతోంది

## చిన్న కాళేశ్వరం కాలువ భూసేకరణపై సమీక్ష

జయశంకర్ భూపాలపల్లి.నవంబర్ 01, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలు నిర్మాణానికి భూసేకరణ, ఎంజాయ్‌మెంట్ సర్వేపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారు లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకెనాల్స్ నిర్మాణానికి మొత్తం ఎంత మంది రైతుల భూములు ప్రభావితం అవుతున్నాయి, ఎన్ని ఎకరాల భూమి అవసరం అవుతుంది అనే అంశాలపై ఖచ్చితమైన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత వారం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన సూచనల మేరకు, ఈ వారం నాటికి ఎంజాయ్‌మెంట్ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు.సర్వే వివరాల్లో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూమి వివరాలు, పంటల సాగుపై నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు న్యాయపరమైన పరిహారం అందించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎవరికి అన్యాయం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులతో చర్చలు జరిపి, భూసేకరణకు సంబంధించిన సమాచారం స్పష్టంగా వివరించాలని, నియమాలు మరియు పరిహార విధానాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. భూసేకరణ కారణంగా రెవెన్యూ రికార్డుల్లో వచ్చే మార్పులను ప్రతీ మండల స్థాయిలో సమన్వయంతో నమోదు చేయాలని కూడా సూచించారు.కెనాల్ నిర్మాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగేందుకు, సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏటిసి రమేష్, ఇరిగేషన్ ఇంజనీర్లు, మహదేవపూర్, కాటారం, మల్హార్, మహా ముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా బ్రదర్స్ మధ్య రాజకీయ విబేధాలు

విజయవాడ, నవంబర్ 1, మెగా బ్రదర్స్ మధ్య విభేదాలు వచ్చాయా? గొడవలు జరుగుతున్నాయా? ఈ వార్తల్లో నిజం ఎంత? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మెగా బ్రదర్స్ అంటే ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ముగ్గురు మధ్య మంచి అనుబంధం ఉంటుంది. వారే కాదు మెగా కాంపౌండ్ వాల్ నుంచి వచ్చిన ప్రతి హీరో మధ్య ఒక ఎఫెక్షన్ కనిపిస్తుంది. అయితే ఇటీవల జరిగిన పరిణామాలతో అల్లు అర్జున్ మెగా కుటుంబానికి దూరమైనట్టే. ఆ విషయం పక్కన పెడితే మెగా కుటుంబంలో ఉండే ప్రతి హీరో చాలా బాధ్యతతో, అనుబంధంతో మెలుగుతుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమాలతో పాటు పొలిటికల్ వైపు అడుగులు వేశారు. మధ్యలో ఓసారి మెగాస్టార్ చిరంజీవి రాజకీయాల్లోకి వెళ్లి బ్యాక్ డ్రాప్ అయ్యారు. నాగబాబు మాత్రం తమ్ముడు పవన్ కళ్యాణ్ కు అండగా నిలుస్తూ ఎమ్మెల్సీ అయ్యారు. ఇద్దరు తమ్ముళ్లను చూసి చిరంజీవి మురిసిపోతుంటారు. ఇటువంటి తరుణంలో ముగ్గురు మధ్య విభేదాలు వచ్చాయని సోషల్ మీడియాలో ఒక ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో మెగాస్టార్ చిరంజీవి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. మొన్న ఆ మధ్యన బాలకృష్ణ అసెంబ్లీలో మాట్లాడారు. జగన్ హయాంలో సినీ పరిశ్రమకు జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ చిరంజీవి గురించి వ్యాఖ్యానించారు. నాడు ఎవరు వెళ్లిన జగన్మోహన్ రెడ్డి స్పందించలేదని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో చిరంజీవి గురించి బాలకృష్ణ తప్పుగా మాట్లాడినట్టు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఏకంగా హైదరాబాదులో మెగా అభిమానులు సమావేశం అయితే అది చిరంజీవికి తెలియదా? నాగబాబు అనుమతి లేకుండా జరిగి ఉంటుందా? పవన్ కళ్యాణ్ కు కనీసం తెలియదా? అని ప్రశ్న ఉత్పన్నమవుతోంది. నాడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల తర్వాత.. పవన్ కళ్యాణ్ కానీ.. నాగబాబు కానీ స్పందించలేదు. అదే చిరంజీవికి ఇబ్బందికరంగా మారిందన్నది ఒక ప్రచారం. అప్పటినుంచి చిరంజీవి మైండ్ సెట్ మారింది అన్నది సోషల్ మీడియాలో జరుగుతున్న ఒక చర్చ. చిరంజీవి వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికిమద్దతు తెలుపుతారని.. కొందరు అత్యుత్సాహంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీనిపై సోషల్ మీడియాలో కథనాలు కూడా వస్తున్నాయి. అప్పుడే ఇది ప్రచారం గా తేలిపోయింది. ముఖ్యంగా దీని వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉందని తెలుస్తోంది. గతంలో మెగా కుటుంబం నుంచి అల్లు అర్జున్ ను వేరు చేసి చూపించారు. అల్లు అర్జున్ తమ వాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా చిరంజీవి ఉన్నారని చెప్పి.. మెగా అభిమానుల్లో ఒక చీలిక తేవాలన్నది ప్రయత్నం గా తెలుస్తోంది. అందులో భాగంగానే మెగా బ్రదర్స్ మధ్య విభేదాలు అంటూ ప్రచారం చేస్తున్నారే తప్ప.. అందులో ఎంత మాత్రం వాస్తవం లేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి పొందలేనిది.. దక్కించుకోలేని గౌరవం పవన్ కళ్యాణ్ దక్కించుకున్నారు. దానికి చిరంజీవి కూడా ఆనంద పడుతున్నారు.

ఏపీలో కూటమి ప్రభుత్వానికి అధినేతగా చంద్రబాబు ఉన్నారు. ఆయన తరువాత డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ కు ఎనలేని ప్రాధాన్యత దక్కుతోంది.

మరో బ్రదర్ నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. త్వరలో మంత్రి పదవి సైతం ఇవ్వనున్నారు. దీనిపై మెగాస్టార్ చిరంజీవి సైతం సంతృప్తిగా ఉన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నాడు చిరంజీవికి కూడా ఎంతో ప్రాధాన్యత దక్కింది. తన తమ్ముళ్లు ఇద్దరు రాజకీయ ప్రయోజకులు గా మారడంతో చిరంజీవి కూడా సంతృప్తిగా ఉన్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది ఇబ్బందికరంగా మారింది. మెగా అభిమానుల్లో ఒక గందరగోళం సృష్టించేందుకే ఈ కొత్త ప్రయోగం చేస్తున్నారని మెగా సన్నిహిత వర్గాలు అంచనా వేస్తున్నాయి

# బీహార్ లో పోటాపోటీ హామీలు

పాట్నా, నవంబర్ 1, (న్యూస్ పల్స్) బీహార్ రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రచారంలో మరింత వేగాన్ని పెంచాయి. ఓటర్లను ఆకర్షించడానికి.. వారి మనసు దోచుకోవడానికి హామీల వర్షం కురిపిస్తున్నాయి. శుక్రవారం బీహార్ లోని అధికార ఎన్డీఏ ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించింది.

ఎన్డీఏ కూటమి

ఎన్డీఏ బీహార్ వలస కార్మికులను దృష్టిలో పెట్టుకొని మేనిఫెస్టో రూపొందించినట్టు కనిపిస్తోంది.

కోటి ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇవ్వడం ఈ మేనిఫెస్టోలో ప్రధాన అంశం.

పేదలకు పంచామృతం పేరుతో ఉచితరేషన్ అందించనుంది.

5 లక్షల విలువైన ఉచిత చికిత్స పేదలకు అందించనుంది. 50 లక్షల వరకు పక్కా గృహాలను నిర్మించనుంది.

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ఆర్థిక సహాయాన్ని 6000 నుంచి 9000 వరకు పెంచనుంది.

మత్స్యకారులకు ప్రతి ఏడాది 4500 నుంచి 9000 వరకు సహాయం అందిస్తుంది. అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర చెల్లిస్తుంది.

ప్రతి జిల్లాలో ఒక ఫ్యాక్టరీని నిర్మిస్తుంది. 10 కొత్త పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తుంది.

రాష్ట్రంలో ఏడు ఎక్స్ ప్రెస్ హైవే లను నిర్మించనుంది.

దాదాపు 3600 కిలోమీటర్ల వరకు రైల్వే ట్రాక్ లను అభివృద్ధి చేస్తుంది.

కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్య అందిస్తుంది.

ఎస్సీ విద్యార్థులకు ప్రతి నెల 2000 ఉపకార వేతనం చెల్లిస్తుంది.

ఈ బీసీ కేటగిరిలో ఉన్న విద్యార్థులకు 10 లక్షల వరకు సహాయం అందిస్తుంది.

పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేస్తుంది.

స్కూల్స్ అప్ గ్రేడేషన్ కోసం 5000 కోట్లు ఖర్చు చేస్తుంది.

కోటి మంది మహిళలను లక్ పతి దీదీ లుగా మార్చనుంది.

మహాకూటమి

మహాకూటమి కూడా భారీగానే హామీలను తన మేనిఫెస్టోలో రూపొందించింది. అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయనుంది.

ఐటీ పార్కులు, సెజ్ లు, డెయిరీ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఐదు కొత్త ఎక్స్ప్రెస్ హైవే లను నిర్మించనుంది.

ప్రతి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుంది. తొలి కేబినెట్ భేటీలో దీనిపైన స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుంది. 20 నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తి చేస్తుంది. జీవికా దీదీ లను పర్మినెంట్ చేస్తుంది. నెలకు 30,000 వరకు వేతనం చెల్లిస్తుంది.

ఇవే కాకుండా పాఠశాలల ఆధునికీకరణ.. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం.. మహిళా సంఘాలకు రుణాలు.. విద్యార్థులకు ఉపకార వేతనాలు.. సంక్షేమ పథకాలతో జంబో మేనిఫెస్టోను కూటమి విడుదల చేసింది.

# రేర్ ఎలిమెంట్స్ అన్వేషణలో భారత్

న్యూఢిల్లీ, నవంబర్ 1, ప్రస్తుతం ప్రపంచంలో ఏం నడుస్తుంది అంట ఒకవైపు అమెరికా టారిఫ్‌లు.. ఇంకోవైపు రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ప్రపంచ దేశాల మధ్య పోటీ. ఎందుకంటే వీటి అవసరం అన్ని దేశాలకు ఉంది. కానీ, ఇవి దొరకడం అరుదు. అందుకే వీటిపై ఆధిపత్యం కోసం అమెరికా, చైనా పోటీ పడుతున్నాయి. ప్రస్తుతం చైనా ఆధిపత్యం కొనసాగుతోంది. అయితే ఇందులోకి ఇప్పుడు భారత్ కూడా ఎంటర్ అవుతోంది. రియర్ ఎర్త్ మెటల్స్‌కు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ రికార్డ్ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా విద్యుద్దీకరణ, పునరుత్పాదక విద్యుత్, అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వీటి వినియోగం కీలకంగా మారింది. 2023లో 2 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉండగా, 2030 కల్లా 4 లక్షలకు చేరే అవకాశం ఉంది. ఇండస్ట్రీ అవసరాల కారణంగా మెగ్నెట్ తయారీకి అవసరమైన నియోడైమియం, ప్రసియోడైమియం, డిస్ప్రోసియం వంటి రేర్ ఎర్త్ డిమాండ్ 10 శాతం వృద్ధి కనిపిస్తోంది. భారత్‌లో మొత్తం 8.52 మిలియన్ టన్నులు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నిల్వలు ఉన్నాయి. వీటిల్లో 7.23 మిలియన్ టన్నులు మోనజైట్‌లో, 1.29 మిలియన్ టన్నులు గుజరాత్, రాజస్తాన్‌లోని హార్డ్ రాక్ డిపాజిట్లలో ఉన్నాయి. దేశంలోని తీర ప్రాంతాలైన తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, కేరళ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, జార్ఖండ్ మొదలైన రాష్ట్రాల్లో ఎక్కువగా ఈ ఖనిజాలు ఉన్నాయి. జాతీయ శాస్త్రీయ సంస్థలు నూతనమైన వెలికితీత, శుద్ధీకరణ పనుల్లో ఉందని ప్రభుత్వం వెల్లడించింది. ఇవి ప్రపంచవ్యాప్తంగా అరుదుగా కనిపిస్తున్నా. ముఖ్యంగా ఉత్పత్తి, శుద్ధీకరణ ఖర్చులు ఎక్కువ. భారత ఖనిజాల్లో లైట్ రేర్ ఎర్త్ అంటే 'ఎల్‌ఐఆర్' ఇక్స్‌ట్రాక్టేబుల్‌గా ఉండగా, హెవీ రేర్ ఎర్త్ 'హెచ్‌ఐఆర్' కావలసినంతగా లభ్యం కావు. తీర ప్రాంతాల్లోని మోనజైట్ ఇసుకల్లో వీటి కొంత భాగం ఉంటుంది. అయినప్పటికీ, భారత్ రిఫైనింగ్, మధ్యవర్తి ఉత్పత్తుల తయారీ వంటి లోతైన వ్యవస్థలు అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. భారత్‌లో మైనింగ్, రిఫైనింగ్, అలాయ్ తయారీ, మెగ్నెట్ ప్రాసెసింగ్ రంగాలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. ఇటీవల చైనా దిగుమతి నియంత్రణలు, తీర ప్రాంత నిబంధనలు, అధునాతన యంత్రాలు లేని సమస్యలు భారత్ ప్లాన్‌లను దెబ్బతీశాయ్. కొత్తగా ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్, ప్రైవేట్ పార్టనర్‌షిప్, కజకిస్థాన్‌తో ఒప్పందాలు వంటి చర్యలు భారతానికి డ్రైవ్‌ని ఇస్తున్నాయి. చైనా 49% రిజర్వ్, 69% మైనింగ్, 90% రిఫైనింగ్‌లో ఆధిపత్యం చూపుతోంది. అమెరికా, యూరప్, జపాన్, భారత్ రికవరీ యత్నాలు ప్రారంభించాయి. భారత్‌లో నిల్వలు విస్తృతంగా ఉన్నా, ఉత్పత్తి?శుద్ధీకరణ?మెగ్నెట్ తయారీకి సమయం పడుతుంది. అంతర్జాతీయ ప్రమాణాలు, సాంకేతిక చర్యలు, ప్రైవేట్?పబ్లిక్ భాగస్వామ్యాలతో పైచేయి సాధించే అవకాశాలు ఉన్నాయి. త్వరగా ఉత్పత్తి ప్రారంభిస్తే భారత్ రేర్ ఎర్త్ రంగంలో పూర్తిగా ఆధిపత్యం సాధించకపోయినా కీలక శక్తిగా ఎదిగే అవకాశం ఉంటుంది.

## గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్..

## 52 మంది విద్యార్థులకు అస్వస్థత

గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ధర్మవరం బీసీ వసతి గృహంలో జరిగిన ఫుడ్ పాయిజన్ వల్ల 52 మంది విద్యార్థులు అసుపత్రి పాలయ్యారు. శుక్రవారం రాత్రి భోజనం చేసిన తర్వాత, కడుపునొప్పి, వాంతులతో అవస్థ పడుతున్న విద్యార్థులను సిబ్బంది 108 అంబులెన్స్ ద్వారా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## భట్టి నియోజకవర్గంలోనే ఎందుకు హత్యలు జరుగుతున్నాయి

ఖమ్మం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై ఖమ్మం జిల్లా సీపీఎం నాయకుడు పోతునేని సుదర్శన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. భట్టి నియోజకవర్గంలోనే ఎందుకు హత్యలు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ జరిగిన మూడు హత్యలు చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులే.. ఎందుకు నువ్వు వాళ్ళని వెనక వేసుకొని తిరుగుతున్నావని నిలదీసారు. భట్టి విక్రమార్క జాగ్రత్త.. ఖబడ్దార్. నేను ఉపముఖ్యమంత్రిగా ఉన్నాను, అధికారంలో ఉన్నాను, సీపీఎం నాయకులను లేకుండా చేస్తాను అంటే ఊరుకునేది లేదు. హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మధిర నియోజకవర్గంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా అని అయన ప్రశ్నించారు.

# ట్రంప్ అధికారాలకు సెనెట్ చెక్...

న్యూయార్క్, నవంబర్ 1, అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అమెరికన్లను ఆకట్టుకుని.. రెండోసారి అధికారంలోకి వచ్చాడు డొనాల్డ్ ట్రంప్. ఆయన బాధ్యతలు చేపట్టి పది నెలలైంది. కానీ అమెరికన్లు, అమెరికాలోని విదేశీయులు, ప్రపంచ దేశాలు.. పది నెలల పాలను పదేళ్ల భారంగా భావిస్తున్నారు. అమెరికా ఫస్ట్ పేరుతో ట్రంప్ చేస్తున్న అరాచకాలతో అందరూ ఇబ్బంది పడుతున్నారు. నచ్చిన దేశాలపై తక్కువ.. మాట వినని దేశాలపై భారీగా దిగుమతి సుంకాలు(టారిఫ్‌లు) విధించారు. టారిఫ్‌ల అంశం తన పరిధిలో లేకపోయినా ఏకపక్షంగా అధికారిక ఉత్తర్వులు జారీ చేసి అమలు చేస్తున్నారు. అయితే ట్రంప్ దూకుడుకు సెనేట్ బ్రేక్ వేసింది. అంతర్జాతీయ టారిఫ్‌లను సెనేట్ గట్టిగా వ్యతిరేకించింది. 51?47 ఓట్లతో టారిఫ్‌ను ఓడించింది. దీంతో వాణిజ్య యుద్ధాలు ముగిసే అవకాశం కనిపిస్తోంది. ఇది రెండు పార్టీల సమ్మతితో జరిగిన మొదటి పెద్ద విజయం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపిస్తోంది. సెనేట్‌లో డెమోక్రట్లు ప్రధానంగా మద్దతు ఇచ్చినప్పటికీ, నలుగురు రిపబ్లికన్ సెనేటర్లు కీలకంగా మలుపు తిప్పారు. ఈ వారం ముందు బ్రెజిల్, కెనడా టారిఫ్‌లపై కూడా సారూప్య ఓట్లు జరిగాయి. ఈ ఘటనలు ట్రంప్ విధానాలకు సవాల్‌గా మారాయి. ఆర్థిక నిపుణులు ధరల పెరుగుదలను నివారించే అవకాశంగా చూస్తున్నారు. ఇది కాంగ్రెస్ అధికారాలను పునరుద్ధరించే సంకేతం. టారిఫ్‌లు రద్దు కావడంతో దిగుమతులు సులభతరమవుతాయి. ఉత్పత్తి ధరలు తగ్గుతాయని నిపుణులు అంచనా. ఇది ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో లాభాలను పెంచుతుంది. అయితే, దేశీయ ఉత్పాదకులకు సవాళ్లు పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే విదేశీ పోటీ తీవ్రమవుతుంది. మొత్తంగా, ఈ మార్పు జీడీపీ పెరుగుదలకు సహాయపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. సెనేట్ నిర్ణయం ట్రంప్ పాలనకు పెద్ద దెబ్బ. రిపబ్లికన్ పార్టీలో విభేదాలు బయటపడ్డాయి. 2026లో జరిగే ఎన్నికలపై ఇవి ప్రభావం చూపుతాయి.

ట్రంప్ ఈ చర్యలను 'అత్యవసరం'గా ప్రకటించినా, సెనేట్ దాన్ని ప్రతిపక్షం చేసింది. ఇది అధ్యక్ష అధికారాలను పరిమితం చేసే చట్టాల చర్చను రేకెత్తిస్తుంది. దీంతో ఇకపై ఏకపక్ష నిర్ణయాలు చెల్లవని సెనేట్ స్పష్టం చేసింది. ఈ బిల్లు ఇప్పుడు హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో చర్చకు వస్తుంది, అక్కడ కూడా బైపార్టిసన్ మద్దతు ఉండవచ్చు. దీంతో అంతర్జాతీయంగా, చైనా, యూరోపియన్ యూనియన్‌తో సంబంధాలు మెరుగుపడతాయి, వాణిజ్య ఒప్పందాలు త్వరగా ఏర్పడతాయి. ట్రంప్ ప్రతిస్పందన ఈ ప్రక్రియను ప్రభావితం చేస్తుంది.

## కంటెంట్ లేనప్పుడు కటౌట్ లు వర్కౌవుట్ అవుతాయ

హైదరాబాద్, నవంబర్ 1, మాస్ మహారాజ రవితేజ నటించిన లేటెస్ట్ చిత్రం 'మాస్ జాతర' ప్రీమియర్ షోస్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలైంది. ప్రమోషనల్ కంటెంట్ తో, థియేట్రికల్ ట్రైలర్ తో మాస్ ఆడియన్స్ లో కచ్చితంగా వింటేజ్ రవితేజ కం బ్యాక్ అవుతాడనే నమ్మకం కలిగించిన ఈ సినిమా, ఆ అంచనాలను అందుకుందా?, ప్రీ రిలీజ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ సెకండ్ హాఫ్ అంటూ నిర్మాత నాగవంశీ మాట్లాడిన మాటలకు తగ్గట్టుగానే ఈ సినిమా ఉందా లేదా ?, అసలు కమర్షియల్ గా వర్కౌట్ అవుతుందా?, ప్రీమియర్స్ నుండి అసలు ఎలాంటి టాక్ వచ్చింది అనేది ఇప్పుడు మనం క్లుప్తంగా చూడబోతున్నాము. ఈ సినిమా ఆరంభం కాస్త రొటీన్ గా మొదలైంది. అసలే రొటీన్ స్క్రీన్ ప్లే తో డైరెక్టర్ రోత పుట్టిస్తున్నాడు అనే ఫీలింగ్ తో ఆడియన్స్ ఉంటే, హీరోయిన్ శ్రీలీల ఎంట్రీ ఇచ్చినప్పటి నుండి మరింత క్రింజ్ గా మారిపోయింది. రవితేజ గత చిత్రం రొటీన్ గా అనిపించినప్పటికీ పాటలు బాగుండడం తో ఆడియన్స్ కి కాస్త రిలాక్స్ ఫీలింగ్ వచ్చింది. కానీ ఈ చిత్రం లో ఒక్క పాట కూడా క్లిక్ అవ్వకపోవడం మరో పెద్ద మైనస్ అనే చెప్పాలి. ఇక స్క్రీన్ ప్లే కూడా చాలా రొటీన్ గా అనిపించడం తో ఫస్ట్ హాఫ్ మాస్ ఆడియన్స్ కి ఫ్లాప్, కాస్త కొత్త రకమైన సినిమాలను ఇష్టపడే వారికి డిజాస్టర్ అనే ఫీలింగ్ ఫస్ట్ హాఫ్ కి కలుగుతుంది. ఇక సెకండ్ హాఫ్ లో అయినా డైరెక్టర్ కరుణిస్తాడేమో అని ఆడియన్స్ ఎదురు చూసారు. కానీ ఇది కూడా డిజాస్టర్ రేంజ్ లోనే ఉందని చెప్పాలి. నిర్మాత నాగవంశీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో చెప్పిన టాక్ లో పావు శాతం కూడా ఇందులో లేదు. ఇక రవితేజ విషయానికి వస్తే ఆయన ఎక్స్ ప్రెషన్స్ ఈ సినిమాలో కూడా రాజా ది గ్రేట్ లో లాగ అంధుడి గానే లుక్స్ ఇస్తున్నట్టు అనిపించింది అంటున్నారు ఆడియన్స్. ప్రారంభం నుండి ఎండింగ్ వరకు తన ఎనర్జిటిక్ నటన తో ఈ సినిమాని నిలబెట్టే ప్రయత్నం చేసాడు. కానీ సినిమాలో ఇసుమంత కూడా విషయం లేకపోవడం తో డిజాస్టర్ అనే ఫీలింగ్ తోనే ఆడియన్స్ బయటకు వస్తారు. ఇక శ్రీలీల ని చూస్తే ఈమెని హీరోయిన్ ఎలా చేశారు బాబు అనే ఫీలింగ్ కలిగింది అంటూ సోషల్ మీడియా లో కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఆమె ముఖం కూడా హీరోయిన్ రేంజ్ లో లేదని, సినిమాకు చాలా మైనస్ అయ్యిందని అంటున్నారు. ఇక విలన్ గా నవీన్ చంద్ర నటన పర్వాలేదు అనిపించింది. ఓవరాల్ గా ఈ చిత్రం మాస్ ఆడియన్స్ కి ఒకసారి చూడొచ్చు అనే ఫీలింగ్ కలుగుతుంది, కానీ మిగిలిన వాళ్లకు ఫ్లాప్ నుండి డిజాస్టర్ అనే ఫీలింగ్ కలిగిస్తుంది ఈ చిత్రం.

# మావోయిస్టుల దగ్గర

# 400 కోట్లు... 400 కేజీల బంగారం

హైదరాబాద్, నవంబర్ 1, ఆపరేషన్ కగార్ తర్వత మావోయిస్టులు వరుసగా లొంగిపోతుండటంతో.. వారి దగ్గరున్న కోట్ల నగదు, ఆస్తులు ఎక్కడున్నాయోనని ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా కరోనా సమయంలో ఈ నగదును బంగారం రూపంలోకి మార్చి ఉంటారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. దాదాపు 400 కేజీల బంగారం, రూ.400 కోట్ల నిధులు మావోల వద్ద ఉన్నాయని అంచనా. ఈ నిధుల గుట్టు రట్టు చేసే పనిలో ఈడీ, ఎన్ఐఏ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఆపరేషన్ కగార్ వల్ల ముఖ్య మావోయిస్టు నేతల నుంచి సాధారణ దళ సభ్యుల వరకు చాలా మంది లొంగి పోతున్నారు. ప్రస్తుతం దేశంలో మావోయిస్టుల సంఖ్య తగ్గుతున్న తరుణంలో అనేక ప్రశ్నలు, అనుమానాలు తెర మీదకు వస్తున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి ఇన్నాళ్లు మావోయిస్టులు సేకరించిన కోట్ల రూపాయల నగదు , ఆస్తులు ఎక్కడ.. ఎవరి ఆధీనంలో ఉన్నాయి.. డంపుల మాటేమిటి అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వీటితో పాటు మరో ఆసక్తికర వార్త తెగ ప్రచారం అవుతోంది. అది ఏంటంటే.. మావోయిస్టులు సేకరించిన వందల కోట్ల రూపాయల నగదును కరోనా సమయంలో బంగారం రూపంలోకి మార్చారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. మావోల వద్ద దాదాపు 400 కేజీల బంగారం ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఇదంతా ఎక్కడ ఉంది..

ఎలా భద్రపరిచారు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గతంలో మావోలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఒడిశా, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌లోని కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తల నుంచి భారీ స్థాయిలోపార్టీ ఫండ్ వసూలు చేశారు. ఆ మొత్తాన్ని కేంద్ర కమిటీకి పంపిస్తుంటారు. అలానే మావోయిస్టు పార్టీకి నిధుల సేకరించేందుకు గాను పెద్ద స్థాయిలో నెట్ వర్క్ ఉందన్న విషయం జాతీయ విచారణ సంస్థ(ఎన్ఐఏ) దర్యాప్తులో వెలుగు చూసింది. ఇప్పుడు మావోయిస్టులకు నిధులు అందకుండా పూర్తి స్థాయిలో కట్టడి చేసినా సరే వారి వద్ద ఉన్న నిధులతో మరో ఐదారు సంవత్సరాలు పార్టీని నడపొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కానీ అప్పటి వరకు మావోలు బతికి ఉండే అవకాశం లేక.. వరుసగా లొంగిపోతున్నారు. మావోయిస్టులు తమకు అందిన డబ్బును రెండు రకాలుగా మార్చినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. ప్రధానంగా పార్టీ సానుభూతిపరులు,వారి కుటుంబ సభ్యులు, బంధువుల పేరటి బ్యాంక్ అకౌంట్స్ తెరిచి వాటిల్లో డిపాజిట్ చేయడంతో పాటు.. కొందరి పేరు మీద కంపెనీలు.. మరి కొన్ని సార్లు డొల్ల కంపెనీలు ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు జమ చేశారని తెలుస్తోంది. మిగిలిన నగదును బంగారం రూపంలోకి మార్చేశారని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ దగ్గర.. దాదాపు రూ.400 కోట్ల నిధులు ఉంటాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలానే 400 కేజీల బంగారం నిల్వలు కూడా ఉండొచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఆ బంగారం అంతా అడవుల్లోని డంపుల్లో ఉందా.. లేదంటే బయట ఎక్కడైనా దాచారా అనే అనే అంశంపై కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాలు దృష్టి సారించాయి. ఇప్పటికే ఈడీ అధికారులు పలు రాష్ట్రాల్లో పలువురిని అదుపులోకి తీసుకుని విచారించగా.. వారితో పాటు వారి కుటుంబ సభ్యుల ఖాతాలో భారీ ఎత్తున నగదు డిపాజిట్ చేసినట్లు గుర్తించారు. అలానే లొంగిపోతున్న మావోయిస్టుల తమ దగ్గర ఉన్న ఆయుధాల గురించే కాక నగదు గురించి కూడా లెక్కలు చెప్పాకే బయటకు వస్తున్నారని తెలుస్తోంది.



# విశాఖలో శ్వేత నాగుకు చికిత్స

విశాఖపట్నం నేవల్ క్యాంటీన్ లో స్టోర్ రూం లో అట్ట పెట్టె లో దాగున్న శ్వేత నాగును అక్కడి సిబ్బంది గుర్తించారు. సమాచారం అందించడంతో మల్కాపురం కు చెందిన స్నేక్ కేచర్ నాగరాజు చాకాచక్యంగా పట్టుకున్నాడు. పాముకు గాయం కావడం గమనించారు. మల్కాపురం వెటర్నరీ హాస్పిటల్ లో శ్వేత నాగుకు చికిత్స చేసారు. వెటర్నరీ డాక్టర్ సునీల్ పాముకు ఎనిమిది కుట్లు వేసి శ్వేత నాగుకు ట్రీట్మెంట్ చేసారు.

## నవంబర్ 4 న మరో అల్పపీడనం !

విశాఖపట్నం నవంబర్ 4న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం వుంది. అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నాయి. అల్పపీడన ప్రభావంతో మళ్లీ భారీ వర్షాలు పడే అవకాశం వుంది. అక్టోబర్, నవంబరుల్లోనే తెలుగు రాష్ట్రాలపై తుఫాన్ బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే.

# అలా ముగిసిన కేబినెట్

## ఆశావహులాలకు మళ్లీ మొండిచేయి..

హైదరాబాద్ నవంబర్ 1, తెలంగాణ మంత్రివర్గాన్ని విస్తరించారు. అయితే ఒక్క అజహరుద్దీన్ కు మాత్రమే అవకాశం కల్పించారు. అవకాశం కోసం చూస్తున్న ఇతర నేతలకు నామినేటెడ్ పోస్టులు కేటాయించారు. తెలంగాణ కాంగ్రెస్ హైకమాండ్, రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ ముందు మంత్రి పదవి కోసం ఆశలు పెట్టుకున్న సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డిని సలహాదారుగా పదవి ప్రకటించారు. హైకమాండ్ ఆదేశాల మేరకు సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమించారు. ఆరు గ్యారంటీల అమలు విషయాలను ఆయన చూసుకుంటారు. ముఖ్యమంత్రి కార్యాలయం జీవో నంబర్ 142 జారీ చేసింది. సుదర్శన్ రెడ్డి ఆరు గ్యారంటీలు ? మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత వంటి పథకాల అమలులో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ గ్యారంటీల అమలు, దాదాపు 1.05 కోట్ల ప్రజా పాలన దరఖాస్తులపై ఆధారపడి ఉంది. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పని చేశారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో పాటు మంత్రి పదవి ఆశలు పెట్టుకున్నారు. మొదటి దశ విస్తరణలో అవకాశం రాలేదు. జూన్ క్యాబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీలకే అవకాశం కల్పించాలని అనుకోవడంతో ఆయన పేరు పరిగణనలోకి రాలేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలో ఏర్పడిన ఆరు గ్యారంటీల సబ్-కమిటీలో సుదర్శన్ రెడ్డిని సలహాదారుగా నియమించడం ద్వారా హైకమాండ్ ఆయకు కేబినెట్ హోదా కల్పించినట్లయింది. ఈ పదవి ద్వారా మంత్రి స్థాయి సదుపాయాలు, డెసిషన్ మేకింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తుంది. ఇది తాత్కాలికంగానే త్వరలో మంత్రి పదవి ఖాయం అని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కూడా మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్నారు. పార్టీ హైకమాండ్ తనను మోసం చేయదని.. ఆయన అనుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో అందరూ పార్టీ మారిపోయినా తాను మాత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీని కాపాడుకున్నానని చెబుతూ వస్తున్నారు. అయితే సామాజిక సమీకరణాలతో ఆయనకు పదవులు ఇవ్వలేకపోయారు. ఈ కారణంగా ఆయనకు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిద్దరూ మంత్రి పదవి రేసులో కీలకంగా ఉన్నారు. మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేసిన రోజే కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ కేబినెట్‌లో బెర్త్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న పలువురు కాంగ్రెస్ నేతలకు ఇతర పదవులను కట్టబెట్టంది. సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావుకు కేబినెట్ హోదా పదవులు కట్టబెట్టింది. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు బాధ్యతను సుదర్శన్ రెడ్డికి అప్పగించింది. ఈ క్రమంలో ఆయనను ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. ఇప్పటి నుంచి ఈ పథకాల అమలును సుదర్శన్ రెడ్డి సమీక్షించనున్నారు. కేబినెట్ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితుడిగా సుదర్శన్‌రెడ్డి హాజరుకానున్నారు. ఆరు గ్యారంటీల అమలును ఆయన పర్యవేక్షించనున్నారు. ఇక సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రేమ్‌సాగర్ రావును నియమించింది సర్కార్. గతంలో మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు నామినేటెడ్ పోస్ట్ కట్టబెట్టింది.రేవంత్ సర్కార్ నిర్ణయం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అజారుద్దీన్‌తో కలిపి తెలంగాణ మంత్రివర్గం సంఖ్య 16కు చేరుకుంది. కేబినెట్‌లో మరో ఇద్దరికి ఇంకా అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రివర్గంలో ఛాన్స్ ఆశిస్తున్న ఈ ఇద్దరు నేతలు రేవంత్ సర్కార్ ఆఫర్ చేసిన పదవులను స్వీకరిస్తారా ? లేదా ? అన్నది ఆసక్తికరంగా మారింది.వీరి సంగతి ఇలా ఉంటే.. కేబినెట్ బెర్త్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి విషయంలో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్ ఆలోచన ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. తమకు కచ్చితంగా కేబినెట్ బెర్తులు కావాల్సిందే అని ఈ ఇద్దరు నేతలు అనేకసార్లు కుండబద్ధలు కొట్టారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ విషయంలో ఎప్పటికప్పుడు తన మనోగతాన్ని బయటపెడుతూనే ఉన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి సైతం హైదరాబాద్, రంగారెడ్డి కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.ఇక మంత్రివర్గంలో బెర్త్ ఆశిస్తున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి. తనకు మంత్రి రాకపోవడం వల్లే ఆమె యాక్టివ్‌గా ఉండటం లేదనే చర్చ కూడా జరుగుతోంది. మరోవైపు కీలకమైన మున్నూరు కాపు కోటా, యాదవ కోటాలో ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య వంటి వాళ్లు కూడా మంత్రి పదవుల రేసులో ఉన్నారు. దీంతో మంత్రివర్గంలో బ్యాలెన్స్ ఉన్న ఆ రెండు పదవులు ఎవరికి దక్కుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

# ఒక్కొక్కరుగా దూరమౌతున్న మంత్రులు

హైదరాబాద్ నవంబర్ 1, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మంత్రుల మధ్య పొసగని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఉన్న 15 మంది మంత్రుల్లో సగం మంతి రేవంత్ పట్ల అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది. కొంత మంది ఆయనపై నేరుగా విమర్శలు చేస్తున్నారు. మరికొంత మంది పరోక్షంగా రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరిలో చాలా మంది మంత్రులు రేవంత్ రెడ్డికి సన్నిహితులే. మరి ఇప్పుడెందుకు దూరం అయ్యారు అంటే..అందరి దగ్గర నుంచి ఒకటే సమాధానం వినిపిస్తుంది. అదే కోటరీ. రేవంత్ రెడ్డి చుట్టూ ఎప్పుడూ ఉండే కొంత మంది వ్యక్తుల వల్ల.. ఆయనకు మంత్రులు దూరమైపోతున్నారని చెబుతున్నారు. ఈ విషయాన్ని రేవంత్ గుర్తించడం లేదని అంటున్నారు. కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు లతో పాటు తాజాగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ముఖ్యమంత్రిపై అసంతృప్తిగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. సినీ కార్మికుల అభినందన సభకు కోమటిరడ్డిని ఆహ్వానించలేదు. సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న తనకు సమాచారం లేకుండా రేవంత్ సన్మానం చేయించుకోవడం ఏమిటని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొండా సురేఖ తన ఓఎస్డీ సుమంత్ విషయంలో.. తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఆమె కుమార్తే నేరుగా సీఎంపై చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఓ టెండర్ విషయంలో జూపల్లి కృష్ణారావు పంచాయతీ పెట్టుకున్నారు. వీరంతా చెప్పే మాట ఒక్కటే.. నేరుగా రేవంత్ కాకపోయినా.. ఆయన చుట్టూ వారి వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అయినా.. జూపల్లి కృష్ణారావు అయినా..కొండా సురేఖ అయినా అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. తమను అవమానిస్తున్నారని చెబుతోంది.. నేరుగా సీఎం రేవంత్ రెడ్డిపై కాదు. ఆయన చుట్టూ ఉన్న మనుషులపై. సీఎంగా ఉన్న వ్యక్తి చుట్టూ పనులు చేపట్టడానికి కొంత మంది ఉంటారు. వారు సీఎంవోను మించి ఎక్కువ పెత్తనం చెలాయిస్తే అసలు సమస్యలు ప్రారంభమవుతాయి. సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ అలాంటి వారు కొందరు ఉన్నారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఇద్దరి నేతల పేర్లు ఎక్కుగా ప్రచారంలోకి వస్తున్నాయి. వారిలో ఒకరు వేం నరేందర్ రెడ్డి, మరొకరు రొహిన్ కుమార్ రెడ్డి. నరేందర్ రెడ్డికి సీఎం సలహాదారుగా అధికారిక పదవి ఉంది. రోహిన్ రెడ్డికి అలాంటి పదవి ఏమీ లేదు. కానీ అన్ని విషయాల్లోనూ వీరు జోక్యం చేసుకుంటున్నారని.. బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి. కొండా సురేఖ కుమార్తె రొహిన్ రెడ్డి గురించి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఆయనే సినీ పరిశ్రమ వ్యవహారాలను చూసుకుని కోమటిరెడ్డిని లైట్ తీసుకుంటున్నారని అంటున్నారు.సీఎం రేవంత్ రెడ్డి వివిధ మంత్రిత్వశాఖలు చేయాల్సిన పనులను.. తన సన్నిహితులకు.. అదీకూడా అధికారం లేని వారికి చేయమని పురమాయించడం వల్లనే ఇన్ని సమస్యలు వస్తున్నాయని.. వారు రాజ్యంగేతరశక్తులుగా మరి చిక్కులు తెచ్చి పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. గతంలో మంత్రిగా ఉన్న పొంగులేటి..రేవంత్ రెడ్డి చుట్టూ ఎక్కువగా కనిపించేవారు. కానీ ఇప్పుడు ఆయనకు బదులుగా.. ఇతరులు కనిపిస్తున్నాయి. ఆ కోటరీతో వస్తున్న సమస్యల వల్ల సీఎం ఇమేజ్ దెబ్బతింటోందన్న అభిప్రాయం కూడా ఉంది. రాజకీయాల్లో ముఖ్య పదవుల్లో ఉండే వారి బలహీనత ఏమిటంటే.. తన చుట్టూ ఉన్న కోటరీపై బయట నుంచి చాలా విమర్శలు వస్తున్నా చర్యలు తీసుకోలేరు. ఎందుకంటే వారిని తన నుంచి దూరం చేయడానికి చేస్తున్నారేమో అని వారనుకుంటారు. అలాగని తన చుట్టూ ఉన్న వారు చేస్తున్న పనులు ఆయన దృష్టికి పూర్తిగా రావు. దాని వల్ల అసలు నష్టం జరిగిన తర్వాతనే తెలుసుకోగలుగుతారు. ఏపీలో సీఎం జగన్ అలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారని.. ఒకప్పుడు కోటరీలో భాగంగా ఉండి.. తర్వాత కోటరీ కారణంగానే కనిపించకుండా పోయిన విజయసాయిరెడ్డి బాధపడ్డారు. ఇప్పుడు రేవంత్ కడా అదే అనుభవంతో జాగ్రత్తపడాలని ఎక్కువ మంది సలహాలిస్తున్నారు. మరి రేవంత్ కు ఈ అంశంపై స్పష్టత ఉందో లేదో మరి.

# నిజామాబాద్ జిల్లాలో కలకలం....

## తల , చేయి నరికి మహిళ దారుణ హత్య..

## తలలేని మొండెం తో కూడి నగ్నంగా మృతదేహం

నిజామాబాద్ నవీపేట మండలం ఫకీరాబాద్ శివారులో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఒక మహిళను దుండగులు తల, చేయి వేరుచేసి అతి కిరాతకంగా చంపివేసారువివరాల్లోకి వెళితే, దుండగులు మహిళను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఆమె తలను మొండెం నుంచి వేరు చేశారు. అంతేకాకుండా, ఒక చేయి, మరో చేతి వేళ్లను కూడా నరికివేశారు. మృతదేహం నగ్న స్థితిలో పడి ఉండటం చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్తో ఆధారాల కోసం గాలింపు చేపట్టారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వయంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు కేసు నమోదు చేసి, మృతురాలిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.కాగా, నెల రోజుల వ్యవధిలోనే ఇదే ప్రాంతంలో ఇద్దరు మహిళలు హత్యకు గురికావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస ఘటనలతో తమ భద్రతపై భయం నెలకొందని వారు వాపోతున్నారు

# బ్రీత్ ఆనలైజర్ ప్రామాణికం కాదా..

హైదరాబాద్ నవంబర్ 1, డ్రంకన్ డ్రైవ్‌ను అరికట్టేందుకు పోలీసులు బ్రీత్ అనలైజర్‌ను ప్రధానంగా వాడుతున్నారు. ఇప్పుడు దీన్ని చాలా కంపెనీలు, సంస్థలు కూడా వాడుతున్నాయి. ఉద్యోగులు, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ పరీక్షలు చేస్తుంటారు. అయితే దీనిపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక ఉద్యోగిని తీసేందుకు కేవలం ఈ పరీక్షలను ఆధారంగా చేసుకోవద్దని స్పష్టం చేసింది. తర్వాత పరీక్షలు నిర్వహించి ఉద్యోగం తీయడంపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. బ్రీత్ అనలైజర్ పరీక్షలు ఆర్టీసీలో కూడా చేస్తున్నారు. ఉద్యోగానికి వచ్చిన వెంటనే డ్రైవర్, కండక్టర్లకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనుమానం ఉన్న వారిని పక్కన పెడుతున్నారు. ఇలాంటి కేసులో ఏకంగా ఓ ఉద్యోగిని ఉద్యోగం నుంచి తొలగించడాన్ని తెలంగాణ హైకోర్టు తప్పుపట్టింది. కేవలం బ్రీత్ అనలైజర్ పరీక్షతో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరికాదని తేల్చి చెప్పింది. రక్త పరీక్షలు ఇతర పరీక్షలు నిర్వహించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మదిరి డిపోకు చెందిన డ్రైవర్‌ను డిపో మేనేజర్ ఉద్యోగం నుంచి తొలగించారు. ఏప్రిల్ 25న తీసుకున్న ఈ నిర్ణయం వివాదాస్పదమైంది. మద్యం సేవించి ఉద్యోగానికి వచ్చారని, అంతే కాకుండా స్థానికంగా జరిగిన ధర్నాలో కూడా పాల్గొన్నారనే కారణంతో ఈ చర్యలు తీసుకున్నారు. తన వాదన వినకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడంపై ఆయన కోర్టును ఆశ్రయించారు. తనకు మద్యం అలవాటు లేకపోయినా బ్రీత్ అనలైజర్? పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని ఉద్యోగం నుంచి తీసేశారని పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసును విచారించిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బ్రీత్ అనలైజర్ పరీక్షలు కేవలం ప్రాథమిక ఆధారమేనని స్పష్టం చేశారు. వీటి ఆధారంగానే ఉద్యోగం నుంచి తీసేంత చర్యలు సరికాదని పేర్కొన్నారు. రక్త, మూత్ర నమూన పరీక్షలు చేసిన తర్వాత నిర్ధారించుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ డిపో మేనేజర్ తీసుకున్న చర్యలు చట్టవిరుద్ధమని తెలిపారు. అంతే కాకుండా ధర్నాలో చాలా మంది పాల్గొన్నప్పటికీ కేవలం ఒక వ్యక్తిపై తీసుకున్న చర్యలు కక్షపూరితంగా ఉన్నట్టు కనిపిస్తోందని కోర్టు అనుమానం వ్యక్తం చేసింది. అందుకే డిపో మేనేజర్ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసింది కోర్టు. తిరిగి డ్రైవర్‌ను ఉద్యోగంలో తీసుకోవాలని ఆదేశించింది.

# శ్రీదర్ బాబు కామెంట్స్ పై నెటజన్ల సెటైర్లు

హైదరాబాద్, నవంబర్ 1, ఆశ పడవచ్చు. కానీ ఆ ఆశకు హద్దు ఉండాలి.. అర్హత ఉండాలి. దానిని సాధించాలి అన్న తపన ఉండాలి. కష్టపడాలి.

అందరినీ కలుపుకుపోవాలి. రాజకీయాల్లో నేతలకు ఆశలు ఎక్కువ. పదవీ వ్యామోహంతోపాటు, సంపాదించాలి.. కీలక పదవులు అలంకరించాలని ఆశపడతుంటారు. చాలా మందికి అవి నెరవేరవు. కొందరికి అదృష్టంతో కలిసి వస్తాయి. అయితే ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ నేతల ఆశలు చూస్తే మాత్రం అత్యాశే అనిపిస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన చాలా హామీలు నెరవేర్చలేదు. ఇక హైడ్రా, ధాన్యానికి బోనస్, పింఛన్ల పెంపు, మహిళలకు రూ.2,500 సాయం, విద్యార్థినులకు స్కూటీలు వంటివి అమలుకు నోచుకోలేదు. హైడ్రా హైదరాబాద్ వాసులను దెబ్బతీస్తోంది. ఇలాంటి తరుణంలో హస్తం నేతలు తాము రాబోయే 30 ఏళ్లు అధికారంలో ఉంటామని వ్యాఖ్యానించడం కొత్త చర్చకు దారితీసింది. మొన్నటి వరకు రేవంత్‌రెడ్డి పదేళ్లు నేనే సీఎం అని ప్రకటించారు. ఇప్పుడు మంత్రి శ్రీధర్‌బాబు 30 ఏళ్లు తమదే అధికారం అని చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో మాజీ క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ మంత్రి పదవి గురించి 'మీడియాలోనే తెలిసింది, నాకు అధికారిక సమాచారం లేదు' అని చెప్పడం పార్టీలో అంతర్గత విభేదాలకు నిదర్శనం.శ్రీధర్ బాబు వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోని ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత, పార్టీ 'రైజింగ్ తెలంగాణ' విజన్‌తో ముందుకు సాగుతోంది. ఆరు హామీల అమలు, ఉద్యోగ నియామకాలు, పెట్టుబడుల ఆకర్షణ వంటి చర్యలు ప్రజల్లో బలం పెంచాయి. అయితే 30 ఏళ్లు అధికారం అత్యాశే అని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

బీజేపీ బలపడటం, బీఆర్ఎస్ పునరుద్ధరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో హామీలు నెరవర్చేకపోవడం పెద్ద మైనస్.కాంగ్రెస్‌లో మంత్రులు బహిరంగంగా వ్యాఖలు వివాదాస్పదమవుతున్నాయి. దీనిపై శ్రీధర్‌బాబు స్పందిస్తూ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ అని పేర్కొన్నారు. ఇది ఒకవైపు సానుకూలం.. మరోవైపు బలహీనత కూడా. కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలు. ఒకరి ఎదుగుదలను మరొకరు ఓర్వలేనంత ప్రజాస్వామ్యం. ఇలాంటి పార్టీ ప్రజలను ఆకట్టుకుని 30 ఏళ్లు అధికారంలో ఉండడం అంత ఈజీ కాదు.తెలంగాణలో అధికార కాంగ్రెస్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. అంతర్గత విభేదాలు, విపక్షాల పునరుజ్జీవనం, ఆర్థిక సమస్యలు. బీఆర్ఎస్ యువతను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. బీజేపీ జాతీయ అంశాలతో బలపడుతోంది. అయితే, యువత ఉద్యోగాలు, మహిళల సాధికారత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వంటివి పార్టీని బలపరుస్తాయి. శ్రీధర్ బాబు వంటి నాయకులు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, ఏకత్వాన్ని కాపాడితే, ఈ కల సాధ్యం కావొచ్చు. కానీ రాజకీయ చరిత్ర చూస్తే, దీర్ఘకాలిక ఆధిపత్యం పాలసీలపై ఆధారపడి ఉంటుంది, వ్యక్తిగత వ్యాఖ్యలపై కాదు.శ్రీధర్ బాబు వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని ధైర్యాన్ని చూపిస్తున్నాయి, కానీ అవి పరీక్షల సూచనలు కూడా. 30 ఏళ్లు ఆధిపత్యం కలలు కాకుండా నిజమవ్వాలంటే, అంతర్గత ఏకత్వం, పారదర్శకత, ప్రజా సంక్షేమం మీద దృష్టి పెట్టాలి. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటారు ? కాంగ్రెస్ దాన్ని అందిస్తే, ఈ కల నిజమవుతుంది. లేకపోతే, రాజకీయాల్లో ఆర్పు తప్పదు

# అదీ సజ్జనార్ సార్ అంతే

## ఎస్ ఐను అడ్డంగా బుక్ చేసిన పోలీస్ బాస్



హైదరాబాద్, నవంబర్ 1, చేనుకు రక్షణగా కంచె ఉండాలి. కానీ కంచె చేనును వేయకూడదు. అలాంటి పని ఈ ఎస్ఐ చేశాడు. సమాజానికి కంటగింపుగా మారిన వ్యక్తిని కాపాడాడు. మోసాలు చేసి వేల కోట్లు సంపాదించిన వ్యక్తిని వదిలిపెట్టి.. ఖాకీ చుక్కకూ ఉన్న మర్యాదను నాశనం చేశాడు. సమాజంలో పోలీసులకు ఉన్న గౌరవాన్ని పోగొట్టాడు. కానీ చివరికి ఆ ఖాకీ దొరికిపోయాడు. అయితే ఈ వ్యవహారంలో అనేక మలుపులు చోటుచేసుకున్నాయి. ఇంతకీ ఆ దొంగ ఖాకీ ఎలా దొరికాడంటే..ఓ వ్యక్తి దాదాపు 3,000 కోట్ల ఆర్థిక నేరానికి పాల్పడ్డాడు. హైదరాబాద్ నుంచి ముంబై వెళ్ళిపోయాడు. ఈ క్రమంలో అతడిని హైదరాబాద్ తీసుకురావడానికి పోలీసులు టాస్క్ ఫోర్స్ బృందాన్ని ముంబై పంపించారు. అక్కడికి వెళ్ళిన తర్వాత ఆ టాస్క్ ఫోర్స్ బృందంలో ఉన్న ఎస్ఐ శ్రీకాంత్ ఆలోచన మరో విధంగా మారింది. ఏకంగా దొంగకు సద్దికూడు మాయడానికి సిద్ధమయ్యాడు. అంతేకాదు అతని ద్వారా డబ్బులు తీసుకొని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశాడు.వాస్తవానికి ఆ నేరస్థుడిని ముంబైలో పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం హైదరాబాద్ తీసుకుని వస్తుండగా శ్రీకాంత్ అడ్డగోలు వ్యవహారానికి పాల్పడ్డాడు. ఆ ఆర్థిక నేరగాడితో రెండు కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అంతేకాదు అతడిని ముంబై తీసుకొస్తుండగా శ్రీకాంత్ వదిలేసాడు.రెండు కోట్లను శ్రీకాంత్ పై అధికారులకు కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. శ్రీకాంత్ తో పాటు అధికారుల పాత్ర పై పోలీసు ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపారు. తుది నివేదికను సిపి సజ్జనార్ కు అందజేయడంతో.. ఆయన సదరు ఎస్ఐపై చర్యలు తీసుకున్నారు. అతడిని సస్పెండ్ చేయడంతో పాటు.. అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఆ ఆర్థిక నేరగాడిని హైదరాబాద్ తీసుకొస్తుండగా ఎస్ఐ శ్రీకాంత్ పోలీసులను ఏ మార్చాడు. తాను మాత్రం నిందితుడితో వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నాడు. మిగతా పోలీసులను వేరే వాహనంలో పంపించాడు. రెండు వాహనాలకు దాదాపు 30 కిలోమీటర్ల దూరం ఉండే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నాడు. వస్తుండగానే ఆర్థిక నేరగాడు కుటుంబ సభ్యులకు ఎస్ఐ ఫోన్ చేశాడు.ఓ హోటల్ వద్దకు వచ్చి రెండు కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఆర్థిక నేరగాడి కుటుంబ సభ్యులు హోటల్ వద్దకు వచ్చి రెండు కోట్లు ఇచ్చి వెళ్లిపోయారు. ఆ తర్వాత నిందితుడిని ఎస్ఐ వదిలిపెట్టాడు. అంతేకాదు తాను హోటల్ వద్ద వాహనం ఆపినప్పుడు అతడు పారిపోయాడని ఉన్నతాధికారులకు చెప్పాడు. ఈ విషయం డిపార్ట్మెంట్ అధికారులకు అనుమానంగా అనిపించడంతో ఎంక్వయిరీ మొదలుపెట్టారు. అన్ని విధాలుగా పరిశీలించి ఆర్థిక నేరగాడి కుటుంబ సభ్యుల వద్ద డబ్బులు తీసుకొని వదిలేసాడని నిర్ధారణకు వచ్చారు. శ్రీకాంత్ 2020 బ్యాచుకు చెందిన అధికారి. అయితే అతడు కొంతకాలంగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

రూ.3 వేల కోట్ల ఆర్థిక నేరం చేసిన నిందితుడిని రూ.2 కోట్లు తీసుకొని వదిలేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్‌పై సస్పెండ్

శ్రీకాంత్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన సీపీ సజ్జనార్

ఆర్థిక నేరస్తుడిని ముంబయిలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకొస్తుండగా, రూ.2 కోట్ల డీల్

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ నారాయణన్

తిరుమల శ్రీవారిని ఇస్రో చైర్మన్ నారాయణన్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఇస్రో శాస్త్రవేత్తలతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సీఎంఎస్-03 ఉపగ్రహన్ని శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో ఇస్రో ఛైర్మన్ నారాయణకు, రాకెట్ నమూనాకు, ఇస్రో శాస్త్రవేత్తలకు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఇస్రో చైర్మన్ ను పట్టువస్త్రంతో సత్కరించి? శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల ఇస్రో చైర్మన్ నారాయణన్ మీడియాతో మాట్లాడుతూ?. ఆదివారం సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. అత్యంత బరువైన బాహుబలి రాకెట్ కమ్యూనికేషన్ శాటిలైట్గా భారత నౌకాదళం కోసం ప్రత్యేకంగా రూపకల్పన చేశామని తెలిపారు. శ్రీహరికోట నుంచి ఎల్వీఎం3 రాకెట్ ద్వారా నింగిలోకి దూసుకెళ్లనుందని ఇస్రో చైర్మన్ తెలిపారు.

# పనిచేయని సింగరేణి అంబులెన్స్ లు

అదిలాబాద్, నవంబర్1, పుడమి తల్లి ఒడిలో పని చేస్తూ నల్లబంగారాన్ని వెలికి తీసే కార్మికుల ఆరోగ్యంపై స్థానిక సింగరేణి అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఒకే కుటుంబం ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అంటూ నినా దాలను ప్రచారం చేసుకున్నప్పటికీ అవి ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయి. నిరంతరం శ్రమిస్తూ సింగరేణికి సిరులు కురిపిస్తున్న కార్మికుల ఆరోగ్యం సంక్షేమం ఏరియా అధికారులు పట్టింపే లేకుండా వ్యవహరిస్తున్నా రు. కార్మికుల ఆరోగ్య భద్రతపై వివక్ష ప్రదర్శిస్తున్నారు. ఏరియా ఆసుపత్రిలో అంబులె న్స్ నిర్వహణలో అత్యంత నిర్లక్ష్యం వహిస్తూ, కార్మికుల ఆరోగ్యలపై అలసత్వం వహిస్తున్నా రు. ఏరియా ఆసుపత్రిలో మార్చురీ అంబులెన్స్ వాహన సేవలు కార్మికుల్లో తీవ్ర ఆం దోళన కలిగిస్తున్నాయి. కార్మికుల ఆరోగ్యం కోసం లక్షలలో టెండర్ ద్వారా పొందిన మార్చురీ అంబులెన్స్ కాంట్రాక్టర్ కార్మికులకు సేవలనుఅందించడంలో విఫలం చెందారనే ఆరో పణలు వినిపిస్తున్నాయి. కార్మిక కుటుంబాలకు ఆరోగ్యల కోసం వినియోగించాల్సిన అంబులెన్స్నునిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నారు. వాహన ఫిట్నెస్ సమయంలో విటిసి ఓ పామ్ దరఖాస్తు లో తెలిపిన డ్రైవర్ లతో కాకుండా అ నుభవం లేని డ్రైవర్లతో వాహనాన్ని నడిపిస్తున్నారనే చర్చ సాగుతుంది. నిబంధనల మేరకు ముగ్గురు డ్రైవర్లు ఉండాల్సిన చోట ఇద్దరి తోనే విధులను నిర్వహిస్తు మమ అని పిస్తున్నారు. ఇదే అంబులెన్స్ కు ఫిట్నెస్ సమయంలో ఆటో వర్క్ షాప్ లో కూడా అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఓ అధికారి ఆదేశాలతో అడ్డగోలుగా అనుమతుల ను మంజూరు చేశారనే విమర్శ లు వినిపిస్తున్నాయి.ఏరియా ఆసుపత్రిలో కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం అంబులెన్స్ వాహనాలను ప్రతి మూడేళ్లకు ఒకసారి మార్చి టెండర్లు పిలిచి నూతన వాహనాలను ఏర్పాటు చేస్తారు. కానీ మార్చురీ అంబులెన్స్ టెండర్ మే నెలలో వర్క్ ఆర్డర్ ఇవ్వగా నాటి నుండి నేటి వరకు సంస్థ నిబంధనలను పట్టించుకోకుం డానే ఓ అధికారి అండదండలతో నెలవారి బిల్లులను డ్రా చేస్తున్నట్లు తెలుస్తుంది. గత కొన్ని నెలల క్రితం అంబులెన్స్ పర్యవేక్షణను తనిఖీ చేసిన ఆస్పత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. నెలవారి బిల్లులు చెల్లిస్తు న్నా మని, మార్చురీ వాహనంగానే కాకుండా అత్యవసర సమయంతో వినియోగించేందు కు మల్టీ పర్పస్ గా ఉండాలని, ఆక్సిజన్ సిలిండర్, స్ట్రక్చర్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని 2025 ఆగస్టు 1న కాంట్రాక్టర్ ను లేఖ ద్వారా ఆదేశించారు. కానీ ఆ వాహన యజమాని ఏమాత్రం ఈ సూచనలను పట్టించుకోకుండాసౌకర్యాల ఏర్పాటు లేకుం డా పాత పద్ధతిలో నెట్టుకొస్తున్నారు.కార్మికుల ఆరోగ్యం కోసం సంస్థ ఏర్పాటు చేసిన అంబులెన్స్ వాహన సేవలు కార్మి కులకు అందడం లేదనే ఆరోపణలుఉన్నాయి. ఈ వాహనాన్ని రోజువారీగా అధికా రుల పనులకు తిప్పుతూ,స్టేషనరీ, మందుల తరలింపుకు వినియోగిస్తు న్నారు. రోజువారి సేవకు కిలోమీటర్ల మేర రీడింగ్ ను చూపుతూ లక్షల్లో బిల్లులు పొందేందుకు ఓ అధికారి సహకరిస్తున్నట్లు ఉద్యోగులు, కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల ఆరోగ్య భద్రత పై మాత్రం ఆ ఏరియా అధికారి నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్మికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సింగరేణి సీ అండ్ అండ్ ఎండి,అధికారులు స్పందించి ఏరియా ఆసుపత్రిలో అంబులెన్స్ వాహనాల నిర్వహణపై దృష్టి కేంద్రీకరించి కార్మికుల ఆరోగ్య భద్రతకు అధికారులు చర్యలు చేపట్టాలని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

# ప్రైవేట్ సేవల్లో డాక్టర్లు బిజీ బిజీ

నిజామాబాద్, నవంబర్ 1, నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వఆస్పత్రి ఇబ్బందికి అత్యవసర చికిత్స చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ ఆస్పత్రికి దీటుగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే కల్పంతో ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణం చేసింది.నిత్యం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వేల సంఖ్యలో రోగులు జిల్లా నలుమూలల నుండే రా కాకుండా పరుగు రాష్ట్రాల నుండి కూడా పరుగు జిల్లాల నుండి కూడా చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో నమ్మకంతో మెరుగైన వైద్యం కోసం రోగులు వస్తుండగా రోడ్డు ప్రమాదాలు వివిధ సంఘటనలో గాయపడిన వారూ నిత్యం వేల సంఖ్యలో వస్తూనే ఉన్నారు.వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పెద్ద పెద్ద డాక్టర్లు నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉంటారని ఎంతో నమ్మకంతో వస్తే... ఆసుపత్రిలో మాత్రం పెద్ద డాక్టర్లు ఇలా వస్తున్నారు అలా వెళ్ళిపోతున్నారు అన్న ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా నిజామాబాద్ మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ వంటి పెద్ద పెద్ద హోదాలో పెద్ద డాక్టర్లు అని చెప్పుకుంటూ తాటికాయ అంత అక్షరాలతో బోర్డులు పెట్టుకొని ప్రతి విభాగంలో తమ వంతు కేటాయించుకున్నారు.ఒక్కరోజు కూడా వారికి కేటాయించిన పెద్ద డాక్టర్ల తమ విభాగాలలో పూర్తి సమయం కేటాయించడం లేదు. పెద్ద డాక్టర్లకు ఆ కుర్చీ కూర్చుండేందుకు తీరిక లేకుండా అవుతోంది.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేస్తుంటే నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులు మాత్రం పెద్ద డాక్టర్ల పనితీరు ఇష్ట రాజ్యాంగా మారింది.మేమే పెద్ద డాక్టర్లము మాకు ఎవరు అడుగుతారని.... ప్రశ్నిస్తారు... మేము చెప్పిందే వేదం... మేము పెన్ను పెట్టకుంటే వైద్యమే జరగదు.... రోగి బంధువులు చికిత్స చేయాలని ప్రశ్నించిన.... ఎదురించిన తిక్కతిక్క మాట్లాడితే అందరు డాక్టర్లు ఆసుపత్రిలో వైద్య సేవలతో పాటు విధులు బహిష్కరించి. పోలీసులకు కంప్లైంట్ చేసి నిరసన కార్యక్రమం చేపడతామని భయాం దోళన గురి చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో వైద్యులకు తిరగబడితే నిజామాబాద్ జిల్లా నే కాకుండా హైదరాబాద్లోని ఏ ఆసుపత్రిలో కూడా మీకు వైద్యం జరగకుండా చూసే దమ్ము మాకు ఉందని రోగి బంధువులకు ఘాటుగా వైద్యులు సమాధానం చెప్పడంతో రోగులు రోజు బంధువులు ఎక్కడ మాకు వైద్యం అందకుండా ఈ వైద్యులు చేస్తామని కరుకొండ గా చెప్పడంతో ఏమి దిక్కుతోచక ఇక్కడ వైద్యులు చెప్పే విధంగానే సర్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రోగులు రోగి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నిజానికి గతంలో ఉన్న సూపర్డెంట్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోనీ అన్ని విభాగాలకు సంబంధించిన హెచ్వోడి... ఆర్ ఎం ఓ... తోపాటు ఫిజీషియన్, సర్జన్, పీడియాట్రిక్, గైనకాలజిస్ట్, పలమాలజిస్ట్, సైకియాట్రిస్ట్, ఆర్థోపెడిక్ న్యూరాలజిస్ట్, రేడియాలజిస్ట్, పాతలోజిస్ట్ తో పాటు వివిధ విభాగాల సంబంధించిన వైద్యులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ విభాగాలకు సంబంధించిన రోగులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వస్తే తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రత్యేకంగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.కానీ నూతనంగా ప్రభుత్వ జనరల్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని ఏ ఒక్క పెద్ద పెద్ద డాక్టర్లైన ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, తమ విభాలకు సంబంధించిన గదులకు హెచ్ ఓ డి లు అని తమ పేరుతో కూడుకున్న పలకలు బ్రహ్మాండంగా బిగిస్తున్నారు. ఏ ఒక్కరోజు కూడా ఆ గదులను తెరిచి కూర్చున్న దాఖలాలు లేవు.వారానికి ఒకసారి ఇలా రావడం రిజిస్టర్లు అన్ని సంతకాలు ఒకటే రోజు చేయడం అలా వెళ్ళిపోవడం జరుగుతుందని విశ్వసినీయ సమాచారం. ముఖ్యంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అత్యవసర సమయంలో శస్త్ర చికిత్సలు, మెరుగైన వైద్య సేవలు అందుతా యని ఆసుపత్రికి వస్తే మాత్రం రోగులకు రోగి బంధువులకు నిరాశే మిగులుతుంది.. ఇదే ఆస్పత్రిలో గతంలో ప్రైవేట్ ఆస్పత్రికి దీటుగా అన్ని రకాల శస్త్ర చికిత్సలు జరిగిన దాఖలాలు ఉంటే ప్రస్తుతం మాత్రం ఇక్కడ అలాంటి ఆపరేషన్లు జరగడంలేదని,,చికితకు సంబంధించిన ఆధునిక పరికరాలు అందుబాటులో లేవని, అంతేకాకుండా ప్రత్యేక నిపుణులైన వైద్యులు నియామకం చేయలేదని, రోగి బంధువులకు సమాధానం ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. మీకు ఇలాంటి శస్త్ర చికిత్సలు జరుపుకోవాలని ఉంటే హైదరాబాద్లోని ఉస్మానియా హాస్పిటల్ గాంధీ హాస్పిటల్, లేదా నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లాలని సలహాలు సూచనలు ఇస్తున్నారు.

మీ దగ్గర డబ్బులు ఉంటే మాత్రం ఎలాంటి ఆలస్యం చేయకుండా ప్రైవేట్ ఆస్పత్రికి మెరుగైన వైద్యం అందాలంటే అది ఒకటే మార్గమని కరఖండుగా ప్రభుత్వ ఆసుపత్రులు వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి శస్త్రత చికిత్సలు చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రత్యేక నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నిజామాబాద్ మెడికల్ కళాశాలకు అనుబంధం ఉన్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్నత వైద్య శిక్షణ పొందుతున్న ఎస్సార్లు, మెడికో వైద్య విద్యార్థులు మాత్రం వారికి తోచినంత వైద్య పరిజ్ఞానంతో వైద్య చికిత్సలు అందజేస్తున్నారు.

ఎవరైనా ఆవేదనతో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ గాని సంబంధిత అధికారులకు గాని ఫిర్యాదు చేయడానికి పోతే పట్టించుకునే నాధుడే లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి సంబంధం కలిగి ఉన్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గాని, జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి తోపాటు ఎంపీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యుల పనితీరుపై దృష్టి సారించి రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అదే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## నకిలీ మద్యం కేసుపై ఏపీ హైకోర్టులో జోగి రమేష్ పిటిషన్

విజయవాడ నకిలీ మద్యం కేసును సీబీఐతో విచారణ చేయించాలని వైకాపా నేత జోగి రమేష్ పిటిషన్ దాఖలు చేసారు. వచ్చే మంగళవారం జోగి రమేష్ పిటిషన్పై న్యాయస్థానం విచారణ చేయనుంది. పోలీసులు ఇప్పటికే నకిలీ మద్యం కేసులో ఏ1 అద్దేపల్లి జనార్ధన్ను అరెస్టు చేసారు. జోగి రమేష్ చెబితేనే నకిలీ మద్యం తయారు చేసినట్లు న ప్రధాన నిందితుడు జనార్ధన్ వెల్లడించారు.

## గిరిజన కార్నివాల్ ను ప్రారంభించిన కలెక్టర్

విశాఖపట్నం విశాఖ గిరిజన సంక్షేమ శాఖ, ట్రైబల్ కల్చర్ రీసెర్చ్ అండ్ ట్రైబల్ మిషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో చేపట్టిన గిరిజన స్వాభి మాన్ పక్షోత్సవాల కార్నివాల్ ను రుషికొండ బీచ్ వద్ద జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రారంభించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధు ల సహకారాన్ని, త్యాగాలను స్మరిం చుకుంటూ జన్ జాతీయ గౌరవ్ వర్ష్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తో న్న భగవాన్ బిర్సా ముండా జయంతోత్సవ ఏడాది వేడుకల్లో భాగంగా ఈ ఏడాది కూడా నిర్వ హించారు.ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన థింసా, గిరిజన సంప్రదాయ కళానృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## విశాఖలో తెలుగుతల్లికి నిరాజనం కార్యక్రమం

విశాపట్నం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్క రించుకుని తెలుగుదండు ఆధ్వర్యంలో.. విశాఖ మద్దిలపాలెం కూడలి తెలుగుతల్లి విగ్రహం వద్ద తెలుగుతల్లికి నీరాజనం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భాషాభిమానులు పాల్గొని తెలుగుతల్లికి పుష్పాభిషే కం చేసి..మాతృభాష రక్షణ కోసం ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో.. తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు సూరి మాట్లాడుతూ.. ఈ సంవత్స రమైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినో త్సవం నిర్వహిస్తుందని ఆశించా మని,కానీ చివరకు నిరాశే మిగిలిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవాన్నే నిర్వహించలేని ఈ కూటమి ప్రభు త్వం.. అంతర్జాతీయ స్థాయిలో అమరావతి నిర్మిస్తామని చెప్పడం బూటకం అని విమర్శించారు.

# భారీ సైబర్ క్రైమ్ గ్యాంగ్ కు చెక్ పెట్టిన ఏపీ పోలీసులు

## - దేశ వ్యాప్తంగా పలువురు కీలక నిందితుల అరెస్ట్



అమరావతి చట్టంలో ఎక్కడా డిజిటల్ అరెస్ట్ లేదు. ఎవరు నమ్మవద్దు. సైబర్ నేరాలకు గురికావద్దు. కొన్ని సిమ్ములు ద్వారా వివో ఐపీ కాల్స్ ద్వారా నగదును కాంబోడియాకు తరలిస్తున్నారు అని గుర్తించామని ఈగల్ విభాగం ఐజి రవికృష్ణ అన్నారు.

శనివారం అయన మీడియాతో మాట్లాడారు. ఎస్పీ ఏలూరు ఆధ్వర్యంలో డిజిటల్ అరెస్టులపై ఒక సెల్ ని ఏర్పాటు చేసి విచారణలో ముందుకు వెళ్ళాము ..వీటిలో మ్యూల్ ఎకౌంట్లను గుర్తించాం. దేశవ్యాప్తంగా అమాయకులను మ్యూల్ ఎకౌంట్లుగా మార్చుకుంటున్న సైబర్ నేరగాళ్ళను గుర్తించారు. బ్యాంకు సిబ్బందిని సైతం మేనేజ్ చేసి కేవైసీ పూర్తికాకుండా మ్యూల్ ఎకౌంట్స్ ప్రారంభిస్తున్నారు. గతంలో ఓటిపి ఫ్రాడ్ జరిగేది.. ఇప్పుడు ఏపీకే ఫ్రాడ్ జరుగుతుంది. గతంలో ఫోన్ చేసి ఓటిపి అడిగేవారూ, ఇప్పుడు ఆండ్రాయిడ్ ప్యాకేజింగ్ కిట్టు ఏపీకే ఫైల్స్ ను ఫోన్కు వస్తుంది, తర్వాత యాప్ డౌన్లోడ్ చేయగానే... మీరు ఎకౌంట్ నుంచి అమౌంట్ పోగొట్టుకుంటారని అన్నారు.




అడ్వాన్స్ మోడల్ ఏపీకే ఫైల్స్ ద్వారా ఫోన్ కాంటాక్ట్స్ నుంచి డేటా మొత్తం వాళ్ళ పరిధిలోకి వెళు తుంది. మహారాష్ట్రకు చెందిన కానిస్టేబుల్ మరియు బ్యాంక్ మేనేజర్లు కూడా సైబర్ క్రైమ్ లో భాగం అయ్యారు. దేశవ్యాప్తంగా ఏపీకే ఫైల్స్ ను తయారు చేయడం వాటిని సర్క్యులేట్ చేయడంతో సైబర్ నేరాలకు పూనం అనే కిలాడీ లేడీ పాల్పడింది. వీళ్ళందర్నీ పై ఎస్పీ ఏలూరు జిల్లా కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీం లతో అరెస్టు చేయడం జరిగింది.. దేశవ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాల్లో తిరిగి ఈ కేసును చేదించడం జరిగింది .. మొదటగా బెంగళూరు, కర్ణాటక కు నగదు బదిలీ అయినట్టు తెలిసింది ప్రతి రాష్ట్రంలో కూడా సైబర్ క్రైమ్ కు సంబంధించి ఒక హెడ్ ని ఏర్పాటు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా సైబర్ నేరాల విచారణపై పోలీస్ శాఖకు మరింత సమన్వయం ఏర్పడింది. ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో వెళ్లినటువంటి టీములకు దీని ద్వారా మరింత కోఆర్డినేషన్ లభించింది.. బీహార్ గోవా సహా పలు రాష్ట్రాల్లో దర్యాప్తు చేపట్టడం జరిగిందని అన్నారు.

# తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి.నవంబర్ 01, తుఫాను కారణంగా తడిసిన దాన్యం కొనుగోలు, దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం టేకుమట్ల మండలం కుందనపల్లిలో తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న పంట పొలాలు, తడిసిన మరియు మొలకెత్తిన ధాన్యాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అసలు అధైర్యపడవద్దని స్పష్టం చేశారు. తడిసిన దాన్యం పారాబాయిల్డ్ మిల్లులకు తరలిస్తామని సూచించారు. దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవ నివేదికలను సమీకరించాలని ఆదేశించారు. ఆ నివేదికలను పరిహారం చెల్లింపుకురాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. కుందనపల్లిలో రైతుల సౌకర్యార్థం ఐకేపి తరపున శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. తుఫాను వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కుందనపల్లి వాగును పరిశీలించిన కలెక్టర్, వరద ఉధృతి తగ్గే వరకు ప్రజలు వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. ప్రజల భద్రతకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# యానాది కుటుంబాలను దత్తత తీసుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

## - పి-4 కార్యక్రమంతో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుదాం

## - నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాను

## - కొల్లు ఫౌండేషన్ ద్వారా విద్య, ఉపాధికి తోడ్పాటు అందిస్తా

## - పెద్దపట్నంలో యానాది కుటుంబాలతో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం పెద్దపట్నంలో నివాసం ఉంటున్న యానాది కుటుంబాలను ప్రభుత్వం ప్రకటించిన పి-4 కార్యక్రమం కింద దత్తత తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. పెన్షన్ల పంపిణీ కోసం వచ్చిన మంత్రి యానాది కుటుంబాల స్థితిగతుల్ని చూసి చలించిపోయారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తైనా ఇంకా తిండికి, బట్టకు, నిలువ నీడ కోసం ప్రజలు కష్టాలు పడడం బాధాకరం అన్నారు. ఆ కుటంబాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరైన గుర్తింపు కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని చెప్పడంతో.. తక్షణమే ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇప్పించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. చిన్న చిన్న గుడిసెల్లో నివాసం ఉండడం, ఉపాధి లేక తిండికీ సతమతమవుతున్నామని తెలియజేయడంతో మంత్రి చలించిపోయారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షల చొప్పున నిధులు అందిస్తుండగా, అవసరం మేరకు ఎస్టీ కార్పొరేషన్ నుండి కూడా నిధులు ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. కొల్లు ఫౌండేషన్ ద్వారా పిల్లల చదువులకు, కుటుంబంలోని వారికి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు లంకె నారాయణ ప్రసాద్ మీనవల్లి నాగేశ్వరరావు గడిదేశి రవి అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు

# శ్రీ శారద రాజేశ్వర్ లకు ఉత్తమ ఆధ్యాత్మిక సాంస్కృతిక సేవ సేవ పురస్కారము



**బాసర నవంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి:**శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హోమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా నిర్వహించారు. జాతీయ



అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించిన వాసుదేవాసత్సంగ్ సభ్యులు, కోటి పార్థివలింగ స్తూప మందిర సలహాదారులు, శ్రీ శారద రాజేశ్వర్ లకు ఉత్తమ ఆధ్యాత్మిక ధార్మిక సేవా పురస్కారం ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికా నాథ శర్మ దంపతులు అందజేసినారు . మాసోత్సవము విజయవంతం కావడానికి కారకులైన ధూప దీప నైవేద్య కమిటీ సభ్యులు మాధవి ,రవివర్మ ,విజయ, భారతి ,తోట పద్మ, సుమన్, కె రాజేశ్వరి ,ఉమా శైలజ, యాదమ్మ ,గాదెభరత్ ,శరత్, జ్యోతి, చింతాస్వరూపారాణి, ఎస్ సునీత ,వింజమూరి రామలక్ష్మి ,బెజవాడ లాస్య, కొండ వీణ, రుక్మిణి ,రజిత, తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు .మరియు ప్రతి నెల మూడవ ఆదివారము మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమంలో భాగంగా ఉచితముగా ఎలాటి ఎంట్రీ ఫీ తీసుకోకుండా నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు తమ పిల్లల చేత నృత్య ప్రదర్శన చేయించదలచిన వారు 9948332032 సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవలసినది గా శర్మ కోరారు.

### రాజ్యాంగ సవరణ తోనే బీసీ రిజర్వేషన్ల సమస్య కు పరిష్కారం

# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్




**హైదరాబాద్ నవంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి**బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్ సభ, రాజ్యసభ ల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో పటిష్టంగా పాస్ చేసి రాష్ట్రపతి గారితో ఆమోదింపజేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేసారు. శనివారం హిమాయత్ నగర్ బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ద్వారా చేసిన చట్టాన్ని కోర్టులు ఏమిచెయ్యలేవని, అగ్రకుల పేదలకు ఇచ్చిన ఈదబ్లుఎస్ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో ఏమి పెట్టలేదు అని స్పష్టం చేశారు,రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీ రిజర్వేషన్లకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ఒకవేళ రాజ్యాంగం లోని 9 షెడ్యూల్డ్ లో పెట్టిన కోర్ట్ లు సమీక్ష చేస్తాం అని అనేక సందర్భాలలో వెల్లడించాయన్నారు. అంటే బీసీల రిజర్వేషన్లకు 9 వ షెడ్యూల్ కూడా రక్షణ ఇవ్వలేదు అనే విషయాన్ని తెలియజేస్తున్నది, కావున బీసీలకు రాజ్యాంగ సవరనే శరణ్యం అనే విషయం స్పష్టం అవుతుందన్నారు. పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీలకు మద్దతు ఇవ్వని పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బీసీలు తగిన బుద్ధి చెపుతారు అని హెచ్చరించారు. రాహుల్ గాంధీ గారు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక సభల్లో మాట్లాడం హర్షణీయం అని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల బిల్లు ను పార్లమెంట్ లో బీజేపీ పెట్టడానికి సుముఖంగా లేదు, కావున బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై బీసీలకు నమ్మకం లేదన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకొని ప్రయివేటు బిల్లును పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రతి పక్ష నేతగా బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడానికి రాహుల్ గాంధీ దగ్గరికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నుంచి అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకు వెళ్ళాలని మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దుగ్గని శ్యామల ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరగాని భిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, కాడబోయిన మల్లేష్ యాదవ్, బీసీమహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పులియగారి సరితా అంబాదాస్ ముదిరాజ్, తెలంగాణ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గౌని రాజేష్ కుమార్, తుమ్మేటి శ్రీనివాస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

### విశాఖలో మరో టూరిజం అట్రాక్షన్ మాయా వరల్డ్ ప్రారంభం

విశాఖపట్నం సుందర నగరం వైజాగ్లో మరో టూరిజం ఎట్రాక్షన్ రెడీ అయింది. బీచ్ రోడ్లో కొత్త అద్దాలమేడ సందర్శకుల కోసం ప్రారంభమైంది. మాయా వరల్డ్ పేరుతో నిర్మించిన ఈ అద్దాల అద్భుతాన్ని ఏజ142 విమానం మ్యూజియం ఆవరణలో ఏర్పాటు చేశారు. ఎఓఖీఆం చైర్మన్ ప్రణవ్ గోపాల్ దీనిని ప్రారంభించారు. సుమారు రెండున్నర కోట్లతో ఈ గ్లాస్ హౌస్ను నిర్మించినట్టు దుబాయ్ నుంచి వచ్చిన కెప్టెన్ ఔఖీ కుమార్ తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా విశాఖలో మాయ వరల్డ్ ఏర్పాటు చేశారు. ఇది విశాఖకి వచ్చే పర్యాటకులను మరింతగా ఆకర్షిస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. కళ్లకు కనువిందు చేసే లైటింగ్, అద్దాల ప్రతిబింబాలతో అద్భుత అనుభూతిని కలిగిస్తోంది ఈ మాయా వరల్డ్. ఎటు చూసినా అద్దాలతో ఒక విధమైన భ్రాంతిని సంద ర్శకులకు కలిగించడమే ఈ గ్లాస్ హౌస్ ఎఫెక్ట్. ఈ మ్యూజియంలో అద్దాలతో విభిన్నమైన అంశాలతో గదులను తయారుచేసిన విధానం చాలా విచిత్రంగా ఉంటుంది. ఇక్కడ అంతరిక్షం, పువ్వులతో కూడిన గార్డెన్, దట్టమైన అడవి వంటి ప్రత్యేక కాన్సెప్టతో ఏర్పాటు చేసిన గదులు ఆకట్టుకుంటున్నాయని దీనిని ప్రారంభించిన ఎఓఖీఆం చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు. ఫోటోషూట్లకు, రీల్స్ తీసుకోవడానికి, వీడియోలకు ఈ మాయా వరల్డ్ చాలా బాగుంటుందని ఆయన అన్నారు..

### కౌలు రౌతులను ఆదుకోవాలి

కాకినాడ ఇటీవల మొంథా తుఫాను వల్ల నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని పంటకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కాకినాడజిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కౌలు రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ...కౌలు రైతు గతంలో వారం రోజులు వరకు పంటల నష్టాన్ని అంచనా వేసే వారని కానీ అధికారులు రెండు రోజుల్లో హడావుడిగా పూర్తి చేస్తున్నారని తడిసిన ధాన్యం పనిచేయదని అందువల్ల అందరికీ పూర్తి పరిహారం ఇవ్వాలని అలాగే ఈ ఏడాది అన్నదాత సుఖీభవ పథకంలో ఇవ్వాల్సిన నగదును వెంటనే కౌలు రైతులకు అందివ్వాలని, భూయజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి

### ...ఆనాడు ఇందిరా గాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే .. ..ఈనాడు ప్రపంచ దేశాలు ప్రధాన మంత్రి మోడీని శాసిస్తున్నారు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**సంగారెడ్డి నవంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి**దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ...ఆనాడు ఇందిరా గాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే ..ఈనాడు ప్రపంచ దేశాలు ప్రధాన మంత్రి మోడీని శాసిస్తున్నాయన్నారు. తెలంగాణ లో 14 ఎంపి లను, ఆంధ్ర ప్రదేశ్ లో 20 ఎంపిలను గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారు, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే తెలంగాణ అభివృద్ధి కావడం తో పాటు ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీ, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం ,పోలవరం పూర్తి అవుతుందన్నారు....తెలంగాణ, ఏపి ప్రజలు ఇప్పటినుండే ఆలోచన చేయాలని జగ్గ రెడ్డి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ లో పదేళ్లు కేసీఆర్, ఏపి లో పదేళ్లు జగన్, చంద్ర బాబులు ముఖ్యమంత్రులుగా ఉండి కేంద్రం లో బీజేపీ కి మద్దతు ఇచ్చినా కేంద్రం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం లో విఫలం అయ్యారు రెండు రాష్ట్రాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. భారత దేశం సాఫ్ట్ వేర్, ఐటి రంగాల్లో అభివృద్ధి సాధించిందంటే అందుకు కారణం రాజీవ్ గాంధీ సాఫ్ట్ వేర్, ఐటీ రంగాల్లో ఈనాడు కోట్ల మంది ప్రజలు ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆనాడు రాజీవ్ గాంధీ చేసిన కృషే కారణ మన్నారు. ఈ విషయాన్ని కూడా ప్రజలు గమనించాలన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం హయాం లో ఉపాధి హామీ పథకం తీసుకువచ్చి దేశ వ్యాప్తంగా గ్రామ గ్రామాన పేదలకు ఉపాధి కల్పించారన్నారు. ఈ పదేళ్ల బీజేపీ ప్రభుత్వం లో మహిళల ఉపాధి, యువతకు ఉద్యోగాలు, పేదలకు న్యాయం జరిగిందని చెప్పగలరా? అని ప్రశ్నించారు. విదేశాల్లోని నల్లధనం తీసుకువచ్చి ఒక్కొక్కరి బ్యాంక్ అకౌంట్ లో 15 లక్షలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని దేశ ప్రజలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కేసీఆర్, జగన్, చంద్రబాబు లు మోడీ నీడలోనే పాలన కొనసాగించారు 300 కాంగ్రెస్ ఎంపి స్థానాల ను గెలిపించి దేశ ప్రజలు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చేసే ఆలోచన చేయాలి మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి రాహుల్ గాంధీ , రాహుల్ గాంధీ కుటుంబం మన్నారు.

# 6 గ్యారెంటీలు, మరియు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో తీవ్ర వైఫల్యం

### బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల పై బిజెపి చార్జ్‌షీట్”ను విడుదల



**హైదరాబాద్ నవంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి**ంతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు పూర్తవుతున్న సందర్భంలో, ఆ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, 6 గ్యారెంటీలు, మరియు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో తీవ్ర వైఫల్యం చెందింది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను బహిర్గతం చేస్తూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు “కాంగ్రెస్ వైఫల్యాలపై చార్జ్‌షీట్”ను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల ముందు విడుదల చేసిన 60 పేజీల మేనిఫెస్టోలో 420 హామీలు, 13 ముఖ్య వాగ్దానాలు, అలాగే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పింది. కానీ ఈ రోజు 100 రోజులు కాదు, దాదాపు 1000 రోజులు గడుస్తున్నా, ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయింది. తెలంగాణ పేదల మీద కాంగ్రెస్ పెట్టిన ఈ హస్తం నిజానికి అభయ హస్తం కాదు %-% భస్మాసుర హస్తం. ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఈ చార్జ్‌షీట్ రూపంలో రాష్ట్ర బిజెపి ప్రజల ముందుకు తీసుకువస్తోంది. ఈ సమావేశంలో బిజెఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి , చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , మెదక్ ఎంపీ రఘునందన్ రావు , ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు , బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మీ బసవ నరసయ్య , పార్టీ సీనియర్ నాయకులు ప్రకాశ్ రెడ్డి , సంగప్ప , దిలీప్ ఆచారి , తదితర నాయకులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ప్రజల వద్ద ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు బిజెఎల్పీ నాయకుడు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ నవంబర్ 1ప్రజాబలం ప్రతినిది**జూబ్లీహిల్స్ ప్రజల వద్ద ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని బిజెఎల్పీ నాయకుడు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాల, అసమర్థ, మోసాల పాలనపై బిజెపి చార్జ్‌షీట్ విడుదల సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. 3 నెలల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన 420 హామీల్లో ఒక్కటీ నెరవేర్చని పూర్తిగా వైఫల్యం చెందిన ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజల వద్ద ఓటు అడిగే హక్కు లేదు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ ప్రచారానికి దిగజారారు. “కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే రూ. 2000 పెన్షన్ కట్ అవుతుంది, 25వేల రేషన్ కార్డులు రద్దవుతాయి, ఉచిత బియ్యం రావు” అని ప్రజలను భయపెట్టే విధంగా మాట్లాడారు. ఇది పూర్తిగా బ్లాక్‌మెయిల్ టాక్టిక్. ఇలాంటి బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం, ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకం. ప్రజలను భయపెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నందుకు మేము ఈ వ్యవహారాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లబోతున్నాం. రేవంత్ రెడ్డి గారు ఎ మీరు ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చక, ఇప్పుడు ప్రజల సంక్షేమ పథకాల పేరుతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ఒకవైపు ప్రజలను బెదిరిస్తూ, మరోవైపు బిజెపి నాయకులపై తప్పుడు విమర్శలు చేస్తున్నారు. మీకు నిజంగా ధైర్యం ఉంటే, మీరు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ముందుగా నెరవేర్చండి. తర్వాతే ప్రజల వద్ద ఓటు అడిగే నైతిక హక్కు మీకు ఉంటుందన్నారు.

# కాంగ్రెస్ ను గెలిపిస్తే, జూబ్లీహిల్స్ అభివృద్ధి.

## వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి. వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ రోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎర్రగడ్డ, బంజారా నగర్, ఆనంద్ నగర్ లో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ, బంజారా నగర్, ఆనంద్ నగర్ లో గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సందర్భంలో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించినటువంటి ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని,అందుకు జూబ్లీహిల్స్ ఓటర్ మహాశయులు అందరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకోవడం జరిగింది. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని వారన్నారు. గత పది సంవత్సరాలలో బి ఆర్ ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా ఉద్యోగాలు కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని, న్యాయం చేస్తుందనే నమ్మకం ప్రజల్లో ఉందని అందుకోసమే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉంటారని వారు అన్నారు. విద్యావంతుడు నవీన్ యాదవ్ ను గెలిపించుకుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని వారన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అభివృద్ధి జరగలేదని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ నవీన్ యాదవ్ గెలిచిన తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం జరుగుతుందని కాబట్టి జూబ్లీహిల్స్ ఓటర్ మహాశయులందరూ చేతి గుర్తు పైన ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య, మాజీ ఎంపీటీసీ హైమాద్ పాషా, బీసీ సెల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి చంద్రశేఖర్ యాదవ్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు అక్రమ పాషా, అక్కనపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బీజేపీ స్టార్ క్యాంపెయిన్

## జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎం ఎల్ సి మల్కా కొమురయ్య, ఎం బి సి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 1:** జూబ్లీ హిల్స్లో నియోజకవర్గం లో బీజేపీ జోరుగా ఎన్నికల ప్రచార షెడ్యూల్ %–% నవంబర్ 1, 2025 (శనివారం)

ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి ఎన్నికల ప్రచారం ఈరోజు ఉదయం నుంచి వివిధ ప్రాంతాల్లో పాదయాత్రల రూపంలో ప్రారంభమైంది.

యూసుఫ్‌గూడా: ఉదయం 9 గంటలకు హైలాం కాలనీ, శ్రావంతి నగర్, వెంకటగిరి ప్రాంతాల్లో పాదయాత్ర ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా మల్క కొమరయ్య, ఎమ్మెల్సీ పాల్గొన్నారు.



షేక్‌పేట్: ఉదయం 9 గంటలకు ద్వారకానగర్, ఇంటర్నేషనల్ కాలేజ్ లేన్ వద్ద పాదయాత్ర ప్రారంభమైంది. ముఖ్య అతిథి శ్రీ రఘునాథ రావు .

రెహమత్‌నగర్: వినాయకనగర్, టూ స్టాచ్యూస్, నవీన్ నగర్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటలకు పాదయాత్ర జరిగింది. ముఖ్య అతిథిగా

జి. కిషన్ రెడ్డి, బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు, భారత ప్రభుత్వం పాల్గొన్నారు.

బోరబండ: సైట్ 2, ఎస్ఆర్‌టి నగర్, సాయిబాబా నగర్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటలకు పాదయాత్ర జరిగింది. ముఖ్య అతిథిగా తాడూరి శ్రీనివాస్.

ఎర్రగడ్డ: నెటాజీ నగర్, నట్రాజ్ నగర్, సుల్తాన్ నగర్, సంజయ్ నగర్, గౌతంపురి కాలనీలలో లంకల దీపక్ రెడ్డి స్వయంగా పాదయాత్ర నిర్వహించారు

# "క్రియేటివిటీ హబ్"గా హైదరాబాద్

హైదరాబాద్ కేవలం "ఐటీ రాజధాని"గా మాత్రమే కాదు, భారతదేశపు "క్రియేటివిటీ హబ్"గానూ తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ వీఎఫ్ఎక్స్ యానిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్(టీవీఏజీఏ) సంయుక్తాధ్వర్యంలో హైటెక్ సిటీలోని హెచ్ఐసీసీలో రెండ్రోజుల పాటు "ఇండియాజాయ్ 2025" పేరిట నిర్వహించనున్న "ఇండియాస్ ప్రీమియర్ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ కాంగ్రెగేషన్"ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సాంకేతికత, సృజనాత్మకత కలిసే చోటుగా హైదరాబాద్ పిక్సెల్, కవిత్వం, అవకాశాల నగరంగా ప్రపంచానికి మార్గ నిర్దేశం చేస్తుందని

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. క్రియేటివ్ రంగానికి చేయుతనిచ్చేలా క్రియేటివ్ ఫ్యూచర్స్ ఫండ్, ఈస్పోర్ట్స్ అకాడమీ, మహిళా క్రియేటర్ల కోసం ప్రత్యేక ప్లాట్‌ఫామ్ ను ప్రభుత్వంతో కలిసి ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సంబంధిత దిగ్గజ సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశ గేమింగ్ పరిశ్రమ విలువ 20 శాతం సీఏజీఆర్ తో 2028 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నారు. భారతదేశ మొత్తం వీఎఫ్ఎక్స్ అవుట్ పుట్ లో మన వాటా సుమారు 25 శాతం ఉండటం మనకు గర్వకారణమన్నారు. హైదరాబాద్ ఓటీటీ కంటెంట్ ప్రొడక్షన్ లో 35 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఇక్కడి ఎకో సిస్టంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇమేజ్ టవర్, ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ సిటీ తదితరాల అందుబాటులోకి వస్తే ఈ ఎకో సిస్టం మరింత పటిష్టం అవుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇమేజ్ టవర్ ను వచ్చే ఏడాదిలో అందుబాటులోకి తెస్తామన్నారు. క్రియేటివిటీలో సానుభూతి, వైవిధ్యం, సస్టైనబులిటీ, భారతీయ గుర్తింపు ప్రతిబింబించేలా చొరవ తీసుకోవాలని యువ క్రియేటర్స్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం నియంత్రించేదిగా కాకుండా "కో క్రియేటర్" గా మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, యువ కథానాయకుడు తేజ సజ్జా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్, టీవీఏజీఏ ప్రెసిడెంట్ రాజీవ్ చిలక, కార్యదర్శి మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో ముమ్మరంగా ఓటరు అవగాహన, చైతన్య కార్యక్రమాలు

## జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ అన్ని కాలనీలలో "నా ఓటు నా హక్కు.. నేను తప్పక ఓటు వేస్తా.." అంటూ నినదిస్తున్న ఓటర్లు ఆర్.వి. కర్ణన్, జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి



**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి:** నవంబర్ 01, 2025:జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ గెలుపు కోసం ఓ వైపు ప్రచారంలో మునిగితేలుతున్న వేళ...

మరోవైపు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటేలా SVEEP (Systematic Voters Education and Electoral Participation) క్రింద ఓటరు చైతన్య, అవగాహన కార్యక్రమాలు మరింత ఉధృతంగా కొనసాగుతున్నాయి.

కాలనీలలో "నా ఓటు నా హక్కు, నా శక్తి....

నేను తప్పక ఓటు వేస్తా " నినాదాలు మారుమ్రోగుతున్నాయి.

ఉప ఎన్నిక లో తమ ఓటును తప్పకుండా వినియోగించుకుంటాం అంటూ తేల్చిచెబుతున్నారు. జూబ్లీహిల్స్ కాలనీల ప్రజలు . ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తు చేస్తూ యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్‌లో 11.11.2025 పోలింగ్ తేదీతో కూడిన భారీ అవగాహన బెలూన్ ను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఆంగ్లం, తెలుగు, ఉర్దూ భాషల్లో ప్రదర్శించిన ఈ బెలూన్ ఓటు చైతన్యానికి ప్రతీకగా నిలిచింది.

జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మార్గదర్శనం లో యెల్లారెడ్డిగూడలోని శ్రీ సరదా డిగ్రీ కళాశాలలో, రహ్మత్‌నగర్, శేక్‌పేట్‌లో నిర్వహించిన "చునావ్ పాఠశాలలు" ద్వారా యువత, మహిళలు, వృద్ధులు, మొదటిసారి ఓటు వేయబోయే వారిలో చైతన్యం కల్పిస్తున్నారు.




నమూనా EVM, VVPAT ప్రదర్శనలు, Voter Helpline, cVIGIL యాప్ వినియోగంపై అవగాహన, అలాగే "వైకుంఠపాళి" ఆటతో ఓటు ప్రాముఖ్యతను సృజనాత్మకంగా వివరిస్తున్నారు. నియోజకవర్గ కాలనీలలో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలను ఓటు వేసేలా చైతన్యం చేస్తున్నారు. ఓటు సౌలభ్యంగా వేసేలా

వృద్ధులు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏర్పాట్లను వివరిస్తున్నారు. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో ద్వారా వికలాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ విజ్ఞప్తి చేశారు.

"యువత, మొదటిసారి ఓటు వేయబోయేవారిలో ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యం చేస్తున్నాం. ప్రతి ఓటు విలువైనదే . ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి,"

# కాంగ్రెస్ తోక కత్తరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు- కేటీఆర్

## ఓటమి భయంతో రేవంత్ రెడ్డి ప్రజలనే బెదిరిస్తున్నారు రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు.. అదిమర్చిపోయి రాజులా ఫీలవుతున్నారు- కేటీఆర్

ఓటమి భయంతో రేవంత్ రెడ్డి ప్రజలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రెండేళ్లలోనే రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటికొచ్చిన హామీలన్నీ ఇచ్చిన కాంగ్రెస్.. ప్రజలకు




అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పి.. ఇప్పుడు ప్రజల మెడలో గొలుసులు కూడా లాక్కుంటోందని సెటైర్లు వేశారు. అటు.. ఫ్రీ బస్ పేరుతో భార్య డబ్బులను కూడా భర్త నుంచి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇక.. కేసీఆర్ ఉన్నప్పుడు ఎన్నో పథకాలు అమలయ్యాయని గుర్తు చేశారు కేటీఆర్. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, కేసీఆర్ కిట్ ఇచ్చారని చెప్పారు. ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు అందించామని వెల్లడించారు. ఇలాంటి ఎన్నో పథకాలను రేవంత్ సర్కార్ బంద్ చేసిందని అన్నారు కేటీఆర్. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా బంద్, బతుకమ్మ చీరలు బంద్, క్రిస్మస్ గిఫ్ట్.. ఇలా అన్నీ పథకాలను బంద్ చేసిందని మండిపడ్డారు. మరోవైపు.. ప్రజలనే బెదిరించే స్థాయికి రేవంత్ రెడ్డి చేరుకున్నారని ఫైరయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ రేవంత్ రెడ్డి బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకపోగా.. అన్ని బంద్ చేస్తామంటూ ప్రజలకు వార్నింగ్ ఇస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రజల సొమ్ముకు ధర్మ కర్త అంతే అని.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

అసలు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు కేటీఆర్. రియల్ ఎస్టేట్ నాశనం చేశారు.. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారు.. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఫైరయ్యారు. ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకపోగా.. రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన కాంగ్రెస్ తోక కత్తరించాలని పిలుపునిచ్చారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా డ్రామా అంటున్న కాంగ్రెస్‌కు మహిళలు గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకోవాలంటే.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలన్న కేటీఆర్.. ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుంది: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ఆమె పాల్గొన్నారు.

ముందుగా ఎమ్మెల్యేతో కలిసి ఆస్ట్రోనామీ ల్యాబ్ ను, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ల్యాబ్ లో గల వస్తువులను పరిశీలించారు.

అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులందరికీ మంచి విద్య అందుతుందని అన్నారు. మస్కాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పరీక్ష ఫలితాలతో పాటు, అన్ని రంగాలలో ముందు నిలవడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించేలా జిల్లాలో పలు పాఠశాలల్లో ఆస్ట్రానమీ ల్యాబ్ లను ప్రారంభించామని అన్నారు. ఈ ల్యాబ్ ల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల పరిజ్ఞానం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను గమనించి, వారి పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మరింత మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధం చేయాలని వివరించారు. పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభించడంతోపాటు, కంప్యూటర్ ల్యాబ్, అటల్ థింకర్ ల్యాబ్, ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాలశక్తి కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు అధిగమించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సామాజిక పరిజ్ఞానం పెంపొందించేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం:
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఇందుకుగాను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద మౌలిక సదుపాయాల కల్పన చేపట్టడం జరిగిందని వివరించారు. గత రెండేళ్లలో మస్కాపూర్ పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశామని, అదనపు తరగతి గదుల నిర్మాణంతోపాటు మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. మంచి ఫలితాలు సాధించేలా విశేష కృషి చేస్తున్న పాఠశాల విద్యార్థులకు, సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. ఇటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఐఐటి మద్రాస్ వారిచే 10 విభాగాల్లో 35 మంది విద్యార్థులు పాలుపంచుకొని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన 31 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పీఎం శ్రీ కింద మంజూరైన 50 వేల రూపాయలతో సమకూర్చిన ఆట వస్తువుల కిట్లను పంపిణీ చేశారు.

పలువురు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు అందరిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 14 మందికి జైలు శిక్షలు, జరిమానా, 57 మందికి జరిమానాలు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు, తస్మాత్ జాగ్రత్త.

## వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 71 మంది మందుబాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 14 మంది మందుబాబులకు జైలు శిక్షలు, జరిమానాలు, 57 మందికి జరిమానాలు విధిస్తూ వేములవాడ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

జైలు శిక్ష, జరిమానా పడిన వారి వివరాలు.

1),10 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానా.

2), ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్ష, 2500 రూపాయల జరిమానా.

3), ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానా.

4), 49 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయల జరిమానా.

5),08 మందికి ఒక్కొక్కరికి 2500 రూపాయల జరిమానా.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందుబాబులకు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి వారి తల్లిదండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుపడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు గాని, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయని, ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీఆర్ఎస్‌లో చేరిన టీ-టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ తోపాటు పలువురు నాయకులు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్



మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారు
జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తిరించేందుకు రెడీగా ఉన్నారు
అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలి
రియల్ ఎస్టేట్ నాశనం చేశారు.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలి
ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారు
హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారు
ఇచ్చిన ఒక్క హామీని ప్రజలు కూడా ఈ ప్రభుత్వం అమలు చేయలేదు

కేటీఆర్ గారి మాట్లాడుతూ
పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు స్వాగతం
ఆయన వేసిన నామినేషన్ విత్ డ్రా చేసుకొని బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు అభినందనలు
శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు
ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారు..
మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార పార్టీలో చేరారు





రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదు.. ఇక.. మేయర్ మనకు ఏం పనులు చేస్తుంది
అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయి
కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారు

తులం బంగారం అని.. గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారు
గ్యారెంటీ కార్డులు ఇంటింటికి పంచి ఆగమాగం చేశారు
కేసీఆర్ ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు ఇస్తే.. పైనుంచి తులం బంగారం కూడా ఇస్తానని మాట తప్పారు రేవంత్ రెడ్డి
ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారు
ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి.. భార్య ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారు
కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ కేసీఆర్ అమలు చేశారు.. కేసీఆర్ కిట్ ఇచ్చారు
ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు ఇచ్చాం
ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయి
కేసీఆర్ కిట్ బంద్, న్యూట్రిషన్ కిట్ బంద్, రంజాన్ తోఫా బంద్, బతుకమ్మ చీరలు బంద్.. అన్నీ బంద్ అయ్యాయి.
ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి
ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా..?
ఈయనేమో అన్ని బంద్ చేస్తానని బెదిరిస్తున్నారు
రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు.. అది

420 హామీలు ఇచ్చారు.. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన హామీలు ఇచ్చారు
రేవంత్ రెడ్డి ప్రజల సొమ్ముకు ధర్మ కర్త అంతే..
ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారు
ఈ నెల 11న ఎన్నికలు ఉన్నాయి..
మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ ఎన్నికలు వచ్చాయి
ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కేసీఆర్ మాగంటి సునీతకు టికెట్ ఇచ్చారు
భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా డ్రామా అంటున్నారు
ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా..?
ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందే
అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా.. ప్రజలు మాతోనే ఉన్నారు
జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలి
కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా తెచ్చుకోవాలి
ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారు

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్.

## హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ.



**వేములవాడ టౌన్,(ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రులలో పసవాల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆదేశించారు.

వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఇన్చార్జి కలెక్టర్ శనివారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపి, మందుల స్టాక్ రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ గర్భిణీలు అందరూ ప్రభుత్వ ఆసుపత్రులలో పేరు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తల తో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని పేర్కొన్నారు.

పాఠశాలలో మేము ప్రకారం భోజనం అందించాలి.

వేములవాడ రూరల్ మండలం అనుమాజీపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

తరగతి గదిలో విద్యాబోధనను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.




# గుండ్లకమ్మ వాగు పూడిక తీసి వరదల నుంచి పలుకాలనీల ప్రజలను కాపాడండి : సిపిఎం

ఆత్మకూర్ పట్టణంలో నంద్యాల రోడ్డు నుంచి దుద్యాల రోడ్డు లోని బోనాసి వాగు వరకు ప్రవహించే గుండ్ల కమ్మ వాగులో పూడిక తీసి వరదల నుంచి పలు కాలనీలో ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి రామ్ నాయక్, శాఖ కార్యదర్శి ఏ. సురేంద్ర లు సంబంధిత అధికారులను కోరారు. శని వారం పట్టణంలోని సుదర్శన వర్మ భవన్ నందు శాఖ సమావేశం జి. నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గుండ్లకమ్మ వెంబడి పలు కాలనీలో ప్రజలు అతనేక సంవత్సరాల నుంచి కాపురం ఉంటా ఉన్నారు కానీ గుండ్లకమ్మ వాగులో పూడిక తీయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నడంతో వహిస్తుండడంతో పకృతి వైపరీతం కన్నేర చేసినప్పుడు ఆ వాగు వెంబటి ఉన్న హుస్సేన్ సా నగర్ లక్ష్మీ నగర్ పద్మావతి నగర్ ఏకలవ్య నగర్ ఇంద్రానగర్ గరీబ్ నగర్ తదితర కాలనీలో ప్రజలు వరదలకు పలు ఇబ్బందులు పడుతున్న అధికారులు కంటి తుడుపు చర్యగా చర్యలు చేపడతారు తప్ప శాశ్వత పరిష్కారం చేసే వైపు అడుగులు వేసే అటువంటి పరిస్థితుల్లో లేరు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు గుండ కమ్మ వాగులో పూడిక తీసి తవారి గోడ నిర్మించి పట్టణంలోని పలు కాలనీలో ప్రజలను వరదల నుంచి కాపాడాలని వారు సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా భారీ వర్షాల వల్ల ఇళ్లలోకి నీరు వచ్చిన వారి అందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు తుమ్మలూరు శివకుమార్, ఏ. కిరణ్, సుబ్బయ్య, నబి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు టెక్నాలజీలకు దారి పవర్ బిజినెస్ ఇంటెలిజెన్స్




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 01 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో పవర్ బిజినెస్ ఇంటిలిజెన్స్ వర్క్‌షాప్ ఈ కార్యక్రమాన్ని కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమం ప్రారంభం లో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ పవర్ బిజినెస్ ఇంటెలిజెన్స్ అనేది మైక్రోసాఫ్ట్ సంస్థకు చెందిన శక్తివంతమైన టూల్, ఇది డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో ఎంతో సహాయపడుతుంది అని ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కూడా ఉపయోగించవచ్చు అని ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలో ఎదురయ్యే సవాళ్లకు మరియు డేటా విశ్లేషణలో ఆధునిక పద్ధతులు నేర్చుకోవడం మరయు ప్రాక్టికల్ హాండ్స్ ఆన్ అనుభవం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కంపెనీ ల లో రియల్-టైమ్ కేస్ స్టడీస్ కి ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ హెడ్ ట్రైనింగ్ జగదీష్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ లో విద్యార్థులకు




పవర్ బిజినెస్ ఇంటెలిజెన్స్ లో డేటా విశ్లేషణ విజువలైజేషన్ మరియు రిపోర్టింగ్ అనే అంశాలపై శిక్షణ ఉంటుందని భవిష్యత్తు అంతా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీ సైబర్ సెక్యూరిటీ రంగాల్లో నడుస్తున్న ఈ తరుణంలో మైక్రోసాఫ్ట్ పవర్ బి ఐ కీలక పాత్ర పోషిస్తుందని విద్యార్థులు నూతన టెక్నాలజీలపై ఎప్పటికప్పుడు తర్ఫీదు పొందాలని నేర్చుకున్న అంశాలను ప్రాక్టికల్ గా సాధన చేసినప్పుడే అది ఉపయోగకరమని అన్నారు డాక్టర్ జే. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు డేటా అనలిటిక్స్ లో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొని గొప్ప అవకాశం. ఇది వారి భవిష్యత్తు కెరీర్ అభివృద్ధికి మరియు ప్రాంగణ నియామకాలలో ఎంపికవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు కంపెనీలలో రియల్ టైం ప్రాక్టీస్ చేసిన అనుభవాన్ని కూడా పొందవచ్చు అన్నారు కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ పవర్ బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్రొఫెషనల్ నైపుణ్యాలు డేటా అనలిటిక్స్, బిజినెస్ ఇంటెలిజెన్స్ రంగాల్లో విద్యార్థులకు కొత్త అవకాశాలు మల్టీ నేషనల్ కంపెనీలు కల్పిస్తున్నాయని ఈ శిక్షణా వర్క్ షాప్ ద్వారా విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు తగినట్లుగా రూపొందించాము అని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి డాక్టర్ చార్యులు డాక్టర్ ప్రణతి డాక్టర్ జ్యోతి శ్రీ కుమార్ పాల్గొన్నారు




# పల్లా కిరణ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

## తండ్రి పల్లా జానకి రాములు జయంతి సందర్భంగా



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 1 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పల్లా కిరణ్ ఆధ్వర్యంలో పేదల పక్షపాతి పీడిత ప్రజల నాయకులు ఆయన చివరి క్షణం వరకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయులు స్వర్గీయ కీ. శే శ్రీ పల్లా జాన్ రాములు 87 జయంతి సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు స్థానిక ఖమ్మం మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో స్వర్గీయ కీర్తిశేషులు పల్లా జాన్ రాములు జయంతి సందర్భంగా వారి కుమారుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం భారీగా నిర్వహించారు

ఈ వైద్య శిబిరానికి సుమారు 1000 మందికి పైగా చిన్నారులు పెద్దలు నిపుణులైన వైద్యులచే వైద్యం చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది.సుమారు 1000 మంది పైగా ప్రజలకు ఉచిత మందులు అందించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పల్లా కిరణ్ రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేయడం జరిగింది పెద్దలు ప్రముఖులు ప్రజలు స్వర్గీయ కీ శే పల్లా జాన్ రాములు ని స్మరించుకుని నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా పెద్దలు



పల్లా కిరణ్ సేవలను కొనియాడుతూ శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ నాన్న ఆశయాలను కొనసాగింపచేస్తానని ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో బంధువులు డాక్టర్స్ మరియు రోగులు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పిడుగురాళ్ల లో పిల్లి చెన్నారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పిడుగురాళ్ల, గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణం సంజీవ్ రెడ్డి నగర్ -2, 4వ సచివాలయం పరిధిలోని 6వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మేకల ఆంజనేయులు, 6వ వార్డు ఇంచార్జి బిజ్జిలి వెంకట్రావు, 6వ వార్డు ప్రధాన కార్యదర్శి పమిడి శ్రీనివాసరావు, 303 బూత్ కొ-కన్వీనర్ బొండిగం ప్రసాద్, 6వ వార్డు తెలుగు రైతు అధ్యక్షులు తెల్లబాటి గోపాలకృష్ణ, 6వ వార్డు ఐ-టీడీపి అధ్యక్షులు పమిడి తరుణ్, 6వ వార్డు యూత్ అధ్యక్షులు భాణావత్ విజయ్ నాయక్, 302 బూత్ కో-కన్వీనర్ సపవత్ రాము నాయక్, 6వ వార్డు మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె .జానీ, సచివాలయం సిబ్బంది, మహిళ కానిస్టేబుల్, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు హరిస్తున్న గ్రామాల్లో బెల్ట్ షాపులు

## ఏరులైపారుతున్న మద్యం

## నిద్రమత్తులో ఎక్సైజ్ శాఖ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 01 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలంలోని పలు గ్రామాలలో, ఏరులై పారుతున్న బెల్ట్ షాప్ లో మద్యం, మామూళ్లకు అలవాటు పడి ఎక్సైజ్ శాఖ అధికారులు, దాడులు నిర్వహించిన పాపన్న పోలేదు, దీనివల్ల గ్రామాలలో ఉదయం 6 గంటల నుంచే, టీ కాఫీలు తాగవలసిన రైతులు, మద్యానికి అలవాటు పడి ఈ యొక్క బెల్ట్ షాపుల ద్వారా, ప్రతి గ్రామాలలో కూడా ఉదయం ఐదు ఆరు గంటల నుంచి మద్యపానం సేవించి తమ ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు, దీనివల్ల వారి కుటుంబాలలో కలతలు ఏర్పడి, వారి ఆరోగ్యాలు పాడైపోయి, ఈ మధ్యపానం తాగడం వల్ల, ఎంతోమంది భార్య భర్తలు విడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి, ఎన్నో మార్లు ఈ గ్రామాలలో బెల్ట్ షాపుల పైన, పత్రికలలో కథనాలు వచ్చిన, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, వారిచ్చే మామూలకూ అలవాటు పడి, ఏ ఒక్క గ్రామంలో కూడా దాడి చేసిన పాపాన పోలేదు, ఎందుకంటే నెలనెల వారికి అందాల్సిన మామూలు అంచుతున్నాయి కాబట్టి, ప్రభుత్వం కూడా, ఈ గ్రామాలలోని బెల్ట్ షాపులను ప్రోత్సహించడంతో, బెల్ట్ షాప్, యజమానులకు హద్దు అదుపు హద్దు అదుపు లేకుండా పోయింది, ఒక పక్క మాది ప్రజా పాలన అని చెప్పుకుంటూ నే ప్రభుత్వం ప్రజల ప్రాణాలను హరిస్తుందని చెప్పుకోవాలి, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఈ యొక్క బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి, గ్రామాలలో బెల్ట్ షాపులను అరికట్టవలసిన బాధ్యత, ప్రభుత్వానికి ఎంతైనా ఉంది, ఈ బెల్ట్ షాపుల వల్ల ముఖ్యంగా మహిళలు ఇప్పుడున్న ప్రభుత్వం పై చాలా ఆగ్రహంతో ఉన్నారు, ప్రజల ప్రాణాలు కాపాడవలసిన ప్రభుత్వమే ఈ బెల్ట్ షాపుల నిర్వాణకు సహకరిస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తుందని, ముఖ్యంగా మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 01** :స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్,ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు-ఎన్నికల అధికారులు,ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని,కేటగిరీ ఎబీలో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు,కేటగిరీ బీ లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు,కేటగిరీ సీలో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు,కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి %ూ% జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని,ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి సీ,క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లు,బి ఎల్ ఓ సూపర్ వైజర్ల ద్వారా కేటగిరి ఏ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించి కేటగిరి సీ డిలను కేటగిరి ఏ కు అనుసంధానం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ,మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పొదలను తొలగించిన సింగరేణి యాజమాన్యం





**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 1** మందమర్రి ఏరియాలోని 132 కెవి సబ్ స్టేషన్ పక్కనే అడవికి ఆనుకొని ఉన్న నాగార్జున కాలనీ మరియు

సబ్ స్టేషన్ కాలనీలలో విష సర్పాలు స్వైర విహారం చేస్తున్నాయనీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రక్తపింజర, కట్లపాములు కొండచిలువలు కంపెనీ క్వార్టర్లలోకి చొరబడుతున్నాయనీ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సింగరేణి యాజమాన్యం శనివారం చెట్ల పొదలను జేసీబీ తో తొలగించారు. ఈవిషయమై ఏ.ఐ.టి.యూ.సి యూనియన్ నాయకులకు విజ్ఞప్తి చేయగా బ్రాంచ్ కార్య దర్శి సలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్ లు వెంటనే స్పందించి

ఈ విషయాన్ని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ కి తెల్పటంతో వారి ఆదేశంతోఏరియా వర్క్ షాప్ డిప్యూటీ జి.ఎం ధూప్ సింగ్, సివిల్ ఇంజనీర్ రాము లు ఎలక్ట్రికల్, సివిల్ సూపర్వైజర్ లను పంపి 8 పోల్ టవర్ సబ్ స్టేషన్ పక్కనున్న పుట్టలతో కూడిన పొదలను తీశివేశారు. ఈసందర్భంగా కాలనీ మహిళలు కార్మికులు వారి కుటుంబ సభ్యులు యాజమాన్యానికి, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి, ఎగ్గేటి రాజేశ్వరరావు,సివిల్ సూపర్వైజర్ హరీష్ వర్క్ షాప్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి

# మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ (ఐపీఎస్)









**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 1** :రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రహదారి భద్రతపై ప్రతి పౌరుడు అవగాహన పెంచుకోవాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో సింగరేణి, రవాణా, మున్సిపల్, రెవెన్యూ, జాతీయ రహదారి అధికారుల సమన్వయంతో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటల ద్వారా తెలియజేస్తూ, ప్రజల్లో చైతన్యం నింపేలా పోలీస్ కళాబృందం కళాజాతను నిర్వహించారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాలలో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల తీవ్రతను, అప్పటి ఫోటోలు, వీడియోలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రజలకు చూపించి, ప్రమాదాల పట్ల భయాన్ని, జాగ్రత్తను పెంచారు. ఆ తర్వాత రోడ్డు ప్రమాదాల తీవ్రతను ప్రజలు గుర్తించాలని కోరుతూ డిసిపి భాస్కర్ మాట్లాడుతూ, "గత రెండేళ్లలో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 17 మంది రోడ్డు ప్రమాదాల ద్వారా చనిపోగా, కేవలం యాపల్ , అంగడి బజార్ ఏరియాలోని జాతీయ రహదారిపైనే ఈ రెండేళ్లలో ఏడుగురు మరణించారు. ఈ డేటా ఈ ప్రదేశంలో రోడ్డు ప్రమాదాల తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. ఈ ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతోనే ఈ రోజు ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కింది నిబంధనలను తప్పక పాటించాలని డిసిపి ప్రజలకు చెప్పారు. ద్విచక్ర వాహనదారులు విధిగా ఐ.ఎస్.ఐ మార్కు గల హెల్మెట్‌ను ధరించాలి. ఇది తలకు రక్షణ కల్పించి, ప్రాణాలను కాపాడుతుందన్నారు. కారులో ప్రయాణించేవారు ముందు సీట్లలోనే కాక, వెనుక సీట్లలో కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలి.మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) అత్యంత ప్రమాదకరం. అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా, రోడ్డుపై సూచించిన నియమిత వేగంతో మాత్రమే ప్రయాణించాలి. రోడ్డు మలుపుల వద్ద, పాఠశాలల వద్ద వేగాన్ని తగ్గించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని. తల్లిదండ్రులు బాధ్యతగా మైనర్లకు వాహనాలను దూరంగా ఉంచాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్‌లో మాట్లాడటం లేదా సందేశాలు చూడటం తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. దీనిని పూర్తిగా నివారించాలనీ. ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేసేటప్పుడు, పక్క రోడ్ల నుండి వచ్చే వాహనాలను గమనిస్తూ, అత్యంత జాగ్రత్తతో, నిబంధనల మేరకు మాత్రమే చేయాలన్నారు. రహదారి చిహ్నాలను ఖచ్చితంగా పాటించాలనీ రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలలో, ముఖ్యంగా జాతీయ రహదారులపై పోలీస్ శాఖ తరపున నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. స్థానిక ప్రజల కోరిక మేరకు, యాపల్ అంగడి బజార్ ఏరియాలో త్వరలోనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, పోలీస్ శాఖ తరపున కృషి చేస్తామని డిసిపి ప్రజలకు హామీ ఇచ్చారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ పోలీసులకు ప్రజల సహకారం అవసరమని రోడ్డు భద్రత విషయంలో పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ స్పష్టం చేశారు. "రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత కాదు, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు..

వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులకు నిరంతరం అవగాహన సదస్సులు, కళాజాతలు నిర్వహిస్తూ చైతన్యం కల్పిస్తున్నాము.డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు (ఆర్.సి , ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్) వంటివి ప్రయాణ సమయంలో తప్పకుండా వెంట ఉంచుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మతులు, సైన్ బోర్డుల ఏర్పాటు, బ్లాక్ స్పాట్‌లను సరిదిద్దడం వంటి వాటి కోసం జాతీయ రహదారి, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి పోలీస్ శాఖ సమన్వయంతో కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఏసిపి తెలిపారు. సింగరేణి మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ప్రమాదాల నివారణ కోసం పోలీసు వారికి ఎల్లవేళలా సహాయం చేస్తుందని, రోడ్డు భద్రత కోసం తమవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. యాపల్ మరియు అంగడి బజార్ ఏరియాకు చెందిన స్థానిక ప్రజలలో కొందరిని ఎంపిక చేసి, వారిచే రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు యాపల్ ఏరియాకు చెందిన రెండు రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు మంచిర్యాల డిసిపి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.

మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంజిత్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, జాతీయ రహదారి అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇటువంటి ఉపయోగకరమైన అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు స్థానిక ప్రజలు పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రోడ్డు భద్రత కోసం తాము కూడా నిబద్ధతతో ఉంటామని స్థానిక ప్రజలు హామీ ఇచ్చారు.

## సదరం శిబిరాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 01** : దివ్యాంగుల నూతన ధ్రువపత్రాలు, పునరుద్ధరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,ఆర్.ఎం.ఓ. డాక్టర్ సుధీర్ లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ఈ నెల 1, 3, 4, 6, 7, 10, 11, 12, 13, 14 తేదీలలో లోకో మోటార్/ఆర్థో, 17, 18 తేదీలలో వినికిడి లోపం సంబంధించి ప్రతిరోజు 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గతంలో మీ- సేవ కేంద్రాలలో అక్టోబర్ 20వ తేదీ వరకు నూతనంగా నమోదు చేసుకున్న లోకో మోటార్/ఆర్థో,వినికిడి లోపం అభ్యర్థులు సంబంధిత పత్రాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఉదయం,మధ్యాహ్నం బదిలీలలో శిబిరాలను నిర్వహించాలని, క్యాంపు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ రాజేష్,డి.పి.ఎం. అన్నాజీ,ఎ.పి.ఎం.రాజ్ కుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 01** : ప్రతి ఒక్క వాహనదారుడు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రోజున పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో రోడ్డు నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ రమణ మూర్తి మాట్లాడుతూ... వాహనాలు నడిపే సమయంలో వాహన పత్రాలు ఆర్ సి తో పాటు ఇన్సూరెన్స్ పొల్యూషన్ లైసెన్స్ తప్పకుండా వెంట ఉంచుకోవాలని,ద్విచక్ర వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలన్నారు. వాహనాలను వేగంగా నడపకూడదని ఆటో డ్రైవర్లు పరిమితికి మించి వాహనాల్లో ప్యాసింజర్లను ఎక్కించుకోకూడదని ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సై గోపతి సురేష్,ఎస్సై-2 రామయ్య తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని నెహ్రూ పై ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి - మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ స్వాతంత్ర ఉద్యమం గురించి తెలవని ప్రధాని నరేంద్ర మోడీ నెహ్రూ నీ అవమానించే విధంగా మాట్లాడుతూ పాక్ అక్రమత కశ్మీర్ గురించి మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

ప్రధాన మంత్రి చరిత్ర తెలుసుకోండి. ఆనాడు హైదరాబాద్ నిజాం నవాబు ముస్లిం ప్రజలు హిందువులు.. రాజు కోరుకున్నారు పాకిస్థాన్ లో కలవాలి అని ప్రజలు భారతదేశంలో విలీనం కావాలని కోరుకున్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో ఆనాటి రాజు హారిసింగ్ హిందువు ప్రజలు ముస్లింలు ..ప్రజలు పాకిస్తాన్ లో కావాలంటే రాజు భారతదేశంలో విలీనం కావాలనుకున్నారు..ఇది చరిత్ర. నెహ్రూ రి ఆలోచన మేరకు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఈ రెండు అంశాలు పరిశీలించారు.. అనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో లేని చరిత్ర ..ఎన్నడూ కూడా భారత రాజ్యాంగంలో భారత దేశ నిర్మాణానికి ఉపయోగపడని మీరు నెహ్రూ గారిని విమర్శించేదాక దిగజారారని అన్నారు.

గాంధీ కుటుంబం పైన స్వతంత్రంలో అహింసా పద్ధతిలో స్వాతంత్రం సాధించిన గాంధీజీ పట్ల ,ఉక్కు మహిళా ఆయన ఇందిరా గాంధీ పట్ల ద్వేషభావం పెంచుకొని మాట్లాడుతున్నారు.. ఈవిధంగా అవమానపరిచే విధంగా మాట్లాడితే భారతదేశ ప్రజలు ఊరుకోరు చరిత్ర క్షమించదు. మీరు చరిత్రలో హీనులుగా మారకుండా ఉండాలంటే ఇలాంటి వ్యాఖ్యలు ఉపసహంరించుకోవాలని డిమాండ్ చేస్తున్ననని అన్నారు.

## జెఎన్ టియులో

## బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్ నవంబర్ 1 బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హైదరబాద్ లోని జెఎన్ టియులో జరిగింది. సూర్యాపేట జిల్లా మోతె మండలం పెద్దరాజు తండాకు చెందిన విద్యార్థి భానోతు రవీందర్ నాయక్ (21) జెఎన్ టియులో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. జెఎన్ టియు హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి రవీందర్ ఆత్మహత్యపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన యాజమాన్యమే బాధ్యత వహించాలంటూ మృతుడి బంధువుల ఆందోళన చేపట్టారు. కాలేజీ వద్ద ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

# నవీన్‌యాదవ్ గెలుపు కొరకు ప్రచారంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్






**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (ప్రజాబలం)** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన నవీన్ యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ పరిధిలోని ఫుట్ పాత్ పైఉండే షాపులతోపాటు బోరబండ నందానగర్ ఎర్రగడ్డ యూసుఫ్ గూడ రహమత్ నగర్ శ్రీ నగర్ కాలనీ లోని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని, నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. అంతకుముందు ఖమ్మం జిల్లా కు చెందిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ మాత్యులు వాకాటి శ్రీహరి, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రచారం చేసే నాయకులకు దిశా నిర్దేశం సూచించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, ఇక్కడ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం గారికి ఉన్న సత్సంబంధాలు వల్ల గెలుపు నల్లేరుపై నడక లాగా ఉందని తెలిపారు. నవీన్ యాదవ్ ఎలాగైనా గెలుస్తారని ఊహించిన ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేక సిట్టింగ్ స్థానాన్ని ఎక్కడ చేజార్చు కుంటావేమో అని అనవసరపు అబద్ధపు ఆరోపణలతో ఒక బీసీ యాదవ బిడ్డను రౌడీగా ప్రచారం చేస్తున్నారు. పార్టీలపరంగా అభివృద్ధి పరంగా ఎదుర్కోవడం చేతకాక బీసీలను, యాదవులను కావాలని దురుద్దేశంతో అవమానించడం ఇది ప్రతిపక్షాల అహంకారాలకు నిదర్శనమని, చాలా దురదృష్టమని వ్యాఖ్యానించారు. వివిధ పార్టీలలో ఉన్న యాదవులు రాజకీయాలను పక్కకు పెట్టి ఐకమత్యంతో నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని, ప్రతిపక్షాల పార్టీలలో ఉన్న యాదవ బిడ్డలు నవీన్ యాదవ్ ను దూషించే ప్రయత్నాలను అడ్డగించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి యశ్వంత్ చారి, హేమంత్ అజ్జు, మెరియా, దేగల రాజు యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జి నక్క మహేష్, తేలు పద్మ,ఇల్లందు నియోజకవర్గ అఖిలభారత యాదవ మహాసభ జిల్లా నాయకులు పుట్ట ఉపేందర్, జన్నారం మండల అఖిలభారత యాదవ మహాసభ నాయకులు వరదబోయిన నరసింహారావు, చిలకల వెంకటేశ్వర్లు యాదవ్ మల్లికార్జున రావు యాదవ్, రామకృష్ణ, బన్నీ యాదవ్ చెన్ను వెంకటరమణ పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ వ్యాఖ్యలపై ఖమ్మంలో బీజేపీ ఆగ్రహం.

### పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు దేశద్రోహమే బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద దిష్టిబొమ్మ దహనం.



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 01 (ప్రజాబలం)** ఖమ్మం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు దేశద్రోహమేనని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు ఖమ్మం నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. భారత సైన్యాన్ని విమర్శిస్తూ మాట్లాడిన ముఖ్యమంత్రి వైఖరిని ఖండిస్తూ, అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దేశద్రోహ వ్యాఖ్యలను ఖండించాలని, రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ కార్యకర్తలు నినదించారు.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఆయన వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. భారత సైన్యం దేశ గౌరవం కోసం రాత్రింబగళ్లు కాపలా కాస్తుంటే, ముఖ్యమంత్రి మాత్రం పాకిస్తాన్ పక్షాన మాట్లాడడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ఇది కేవలం రాజకీయ తప్పు కాదు, దేశద్రోహానికి సమానం అని ఆయన స్పష్టం చేశారు. భారత సైన్యం ప్రపంచం గర్వపడేలా ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసిందని, ఆ విజయం రేవంత్ రెడ్డి వంటి నాయకులకు అసహనంగా మారిందని కోటేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు దేశ వ్యతిరేక శక్తులకు బలం చేకూర్చేవిగా ఉన్నాయని ఆయన ఆక్షేపించారు. ఇలాంటి వ్యాఖ్యలపై సీఎం వెంటనే క్షమాపణ చెప్పకపోతే భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కేవలం రేవంత్ వ్యాఖ్యలకే కాదు, దేశాన్ని అవమానించే ప్రతి రాజకీయ నాయకుడికి హెచ్చరిక అని కోటేశ్వరరావు పేర్కొన్నారు.




ఈ నిరసన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్, ఉపాధ్యక్షులు వీరెల్లి రాజేషు, నగరికంటి వీరభద్రం రవి రాథోడ్ మందడపు సుబ్బారావు మంద సరస్వతి రజిని రెడ్డి పమ్మి అనిత కొణతం లక్ష్మీనారాయణ రవి గౌడ్ బోయినపల్లి చంద్రశేఖర్ పీవీ చంద్రశేఖర్ మాధవ్ వీరభద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు అర్బన్ సీఐ రాముకు సీఎం సత్కారం

అత్మాకూరు మొంథా తుఫాన్ సమయంలో ఆత్మకూరు అర్బన్ సీఐ రాము చేసిన నిస్వార్థ అంకితభావ సేవలకు సీఎం చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారు. శనివారం ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఐ రాముకు గౌరవ సత్కారం లభించింది.సిద్దాపురం చెరువు, భవనాసి నది, వడ్ల రామాపురం చెరువు ఉప్పొంగే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడంలో సీఐ రాము కీలకపాత్ర వహించారు. వరద ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, విపత్కర పరిస్థితుల్లో నిస్వార్థ సేవలకు అయనకు గుర్తింపు లభించింది.

## వారణాసి (కాశి) లో ఘనంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దివ్య కల్యాణోత్సవం.

### శ్రీ పరాశర వైదిక ఆగమ శాస్త్ర వేద పరిషత్ (3) హైదరాబాద్ కోరిన ప్రకారం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు పవిత్ర వారణాసి క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దివ్య కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.

వేదమంత్రోచ్చారణల నడుమ, సాంప్రదాయ సంగీత సప్త స్వరాలతో భక్తుల మనుషులను పర్వశింపజేసింది. శివ పార్వతి దివ్య విగ్రహాన్ని స్మరించుకునే ఈ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది.

ఈ కార్యక్రమం వేములవాడ ఆలయ ప్రతిష్టతను, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రతిష్ఠించింది.

ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఏ ఈ ఓ) బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ ఉన్నారం భాస్కర్, స్థానాచారి ఇంచార్జ్ నమిలిగొండ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి దిశగా యువత ముందుకు రావాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి అవకాశాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.

శనివారం ఆదిలాబాద్‌లోని టిటిడిసి భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ సెంట్రింగ్ యూనిట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. శిక్షణ పొందిన యువత నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. నిర్మాణ రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికులను తీర్చిదిద్దడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

కష్టపడి నేర్చుకుంటే ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు తప్పక లభిస్తాయని, జిల్లాలో ఇలాంటి మరిన్ని శిక్షణా కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లాడుతూ, శిక్షణ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోందని, మహిళలు కూడా ఈ రంగంలో ముందుకు రావాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు కలెక్టర్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ డిపిఎం, ఎపిఎం, న్యాక్ ఏడి స్వప్న రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com